
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 140 | ది. 3-8-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 140 | Date : 3-8-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## నా హృదయం దు:ఖంతో నిండిపోయింది..

-ప్రధాని మోడీ ఎమోషనల్ కామెంట్స్



**వారణాసి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పహల్గాం ఉగ్రదాడితో తన హృదయం తీవ్ర దు:ఖంతో నిండిపోయిందని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇవాళ ఆయన వారణాసిలోని కాశీ క్షేత్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రధాని మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేశారు. 20వ విడతలో భాగంగా దేశవ్యాప్తంగా 9.7 కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లకుపైగా నగదును అధికారులు జమ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ వారణాసి సభలో మాట్లాడుతూ కాశీ వాసుల కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత తాను కాశీకి రావడం ఇదే తొలిసారి అని కామెంట్ చేశారు. పహల్గాంలో 26 మంది అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని.. తన హృదయం దు:ఖంతో నిండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాశీ విశ్వనాథుడు, ఆ మహాదేవుడి ఆశీర్వాదంతో ఉగ్రవాదులు, దాయాది దేశంపై ప్రతీకారం తీర్చుకన్నామని అన్నారు. ఇండియన్ ఆర్మీ డ్రోన్లు, మిసైళ్ల దెబ్బకు పాకిస్థాన్ వణికిపోయిందని కామెంట్ చేశారు. నేటికి ఆ దేశ ఎయిర్ బేస్‌లు అన్ని ఐసీయూ లో పడి ఉన్నాయని సెటైర్లు వేశారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాదేవ్ పాదాలకు, సింధూరం కోల్పోయిన మహిళలకు అంకితం చేస్తున్నానని ప్రధాని మోడీ తెలిపారు.

**రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నాం..** రైతులు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోడీ అన్నారు. అన్నదాతలకు చేయూతను ఇచ్చేందుకే తాము పీఎం కిసాన్ యోజన పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. దేశ వ్యాప్తంగా వేల గోదాములను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 3 కోట్ల మంది లక్‌పతి దీదీలను తయారు చేస్తున్నామని.. ఇప్పటికే కోటిన్నర మంది లక్‌పతి దీదీలుగా మారారని తెలిపారు. కానీ, అసత్యాలతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నేతలు పక్కదారి పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము అమలు చేసే పథకాలు రైతులకు అత్యంత ప్రజయోజనం చేకూరుస్తున్నాయని.. వారి కోసం తాజాగా మరో 21 వేల కోట్లు నిధులు విడుదల చేశామని తెలిపారు. అన్నదాతలను ఆదుకునేలా ఎన్డీఏ సర్కార్ అనేక పథకాలను తీసుకొచ్చిందని, వారి సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తూనే ఉన్నామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్

- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన సీఎం
- రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు
- వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ 1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ప్రకాశం జిల్లా దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు







**దర్శి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

**రైతుల కళ్లలో ఆనందం చూశా..** అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది." అని సీఎం తెలిపారు.

**సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ ..** పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**సూపర్ సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది..** రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**15వ తేదీ నుంచి ఉచిత బస్సు..** తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**డ్రిప్ ఇరిగేషన్ లో దేశంలో ఏపీ టాప్..** వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు
- త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నస్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.


In the Court of the
13th Addl. District Judge
At Vijayawada
M.V.O.P. No. 293/2024
Between :-
1. Manda Ravi Kumar
2. Manda Raja Kumar
3. Manda Bapuji
4. Manda Rajini
.... Petitioners
And
1. Yata Srinivasa Rao @ Srinivas, S/o. Yadagiri, Hindu, Aged about 41 Years, Lorry Driver, R/o. 1-82/1-1, Boduppal Hyderabad, R.R. District.
2. Manchala Sankaraiah, S/o. Pentaiah, Hindu, Aged About 51 Years, Lorry Owner, R/o. 1-83/6-1A, Veera Reddy Nagar, Boduppal, Hyderabad, R.R. District.
3. IFFCO-TOKIO General Insurance Co. Ltd., Rep. by its L.M., Branch Office, Upstairs of Pass Port Office, Opp. to All India Radio Station, M.G. Road, Vijayawada-10.
... Respondents

పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్స్ యొక్క తల్లి గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా సదరు మరణానికి నష్టపరిహారం కోరుతూ పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేయగా పైన పేర్కొన్న 1 మరియు 2వ రెస్పాండెంట్ల యొక్క వాయిదా నిమిత్తం శ్రీ పై కోర్టు వారి యందు ది.04-08-2025నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానింపబడును.

**వాయిదా తేది : 04-08-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.B.R. BETROND
I. MURALI KRISHNA DHAR
ADVOCATES
VIJAYAWADA.
Cell No. 9246474096


# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

- రైతుల 10 వేళ్ళు మట్టిలోకి వెళితేనే మన 5 వెళ్ళు నోట్లోకి వెళ్తాయి
- రైతే రాజు అనే నినాదానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం
- రైతులకు భరోసా కల్పించే పథకానికి నిదర్శనం అన్నదాత సుఖీభవ
- కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**కంకిపాడు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కంకిపాడులో రైతుల ఖాతాల్లో జమ చేసే బహిష్కృత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రివర్యులు కృష్ణా జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సుభాష్ పాల్గొని రైతులకు చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తూర్పు ఎమ్మెల్యే విజయవాడ గద్దె రామ్మోహన్ రావు తో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని టెలివిజన్ ద్వారా తిలకించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ రైతులు 10వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన 5వేళ్ళు మన నోట్లోకి వెళ్తాయని అలాంటి రైతులకు మనం ఎల్లవేళలా అండగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని చేపట్టామని ఈరోజు అందరి రైతుల అకౌంట్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేశామని తెలిపారు. సాగు భూమి ఉన్న పతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుచేసుకొనే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 వెరసి సంవత్సరానికి 20000 చొప్పున ఆర్థిక సహాయం రైతులు కు అందజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ రోజున 4685,838 రైతు ఖాతాలో 3174 కోట్లు కేంద్ర రాష్ట్ర నిధులు జమ చేయడం జరిగింది. ఇది రైతుల పక్షాన కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, సబ్సిడీపై ఎరువులు, డ్రోన్ లు,విత్తనాలు పొలం పిలుస్తుందని అనే కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు ద్వారా రైతులకు సూచనలు చేస్తున్నం.ముఖ్యం గా కృష్ణా జిల్లా లో పిఎం కిసాన్ ద్వారా 22.73 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 66.93 లక్షలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరిగింది. అన్నదాత సుఖీభవ అంటే అన్నదాత అంటే రైతు సుఖీభవ అంటే సుఖంగా ఉండడం అని అర్థం. అలాంటి రైతు అప్పుల బారిన పడకుండా రైతు కు ఆసరుగా ఉండే అందుకే ఈ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ సులభతరంగా ఉండేందుకు డ్రోన్ల సహాయంతో మందులు పిచికారి చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. సుమారు జిల్లాలో 1450టన్నులు యూరియాని అందజేయడం జరిగింది. నియోజకవర్గంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులు కాకుండా సేంద్రియ వ్యవసాయానికి అలవాటు పడాలని సూచించారు. ఇంత సంక్షేమం చేస్తుంటే బుద్ధి లేని వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వమే విషం చిమ్ముతుంది. ఈ అభివృద్ధి జగన్మోహన్ రెడ్డికి కనిపించట్లేదా అని నేను అడుగుతున్నా ఇకనైనా వైసీపీ కుక్కలు అసత్య ప్రచారాలు మానుకొని కళ్ళు తెరిచి చూడాలని ఏదేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హెల శానన్, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ పలమనేని సత్యనారాయణ నాని , ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్, కంకిపాడు ఎంపీపీ నేరుసు రాజ్యలక్ష్మి, కంకిపాడు సర్పంచ్ బాకీ రమణ ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి ,అధికారులు,రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పి.యం.కిసాన్-అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు ఆర్థిక భద్రత

- జిల్లాలో 1,18,629 మంది రైతులకు రూ. 80 కోట్ల 77లక్షల లబ్ది -జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**జి.కొండూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** రైతుల ఆర్థిక స్థిరత్వానికి వ్యవసాయరంగ బలోపేతం చేయడానికి అన్నదాత సుఖీభవ-పి.యం.కిసాన్ పథకం ద్వారా అందించే ఆర్థిక సాయం ఎంతగానో దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలోని ధనవంతుడి చారిటబుల్ ట్రస్ట్ భవనం ఆవరణలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ -పి.ఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పాల్గొని లబ్దిదారుల్కెన రైతులకు ఆర్థిక సాయం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రైతు పాత్ర కీలకమని, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయ న్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా సబ్సిడీ పై విత్తనాలు ఎరువులు పంపిణీ, పంట వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం, పండించిన ఉత్పత్తులకు కనీస మద్దతుధర కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నా యన్నారు.పీఎం కిసాన్ పథకం కింద మూడు విడతలగా 6000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి 14 వేల రూపాయలు కలిపి మొత్తంగా 20వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు.మొదటి విడతగా జిల్లాలో 1,18,629 మంది రైతు కుటుంబాలకు రూ. 80 కోట్ల 77లక్షల లబ్ది చేకూర్చామన్నారు. రైతులకు ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా డ్రోన్ల ద్వారా సాగుకు సహకారం అందిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగిం చుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు.అర్హత ఉన్న ప్రతి రైతుకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని, సాంకేతిక కారణాలతో ఎవరికైన అందకపోతే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.మైలవరం నియోజకవర్గ లబ్దిదారుల్కెన రైతులకు 20 కోట్ల 19 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# వెల్లటూరులో శానిటేషన్ వర్కర్లకు రైన్ కోట్లు






**జి.కొండూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మండలంలోని వెల్లటూరు గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు వర్షాకాలం దృష్ట్యా రైన్ కోట్లు అందజేసినట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి భూక్య మురళీ శనివారం తెలిపారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో స్వామిత్వ గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో టీడీపీ యువ నాయకుడు పచ్చిగోళ్ళ బాలకృష్ణ సమక్షంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, నిధులు లభ్యత, ఖర్చు చేసిన నిధులు తదితర అంశాలపై సభలో చర్చించారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ పతాక రూపశిల్పి పింగళి జయంతి



**కృత్తివెన్ను,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు శనివారం భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య గారు 1906 నుండి1922 వరకూ పలుజాతీయ ఉద్యమాలలో పాల్గొన్నారని,వందేమాతరం,హోమ్ రూల్ ఉద్యమం, ఆంధ్ర ఉద్యమం లాంటి వాటి యందు ప్రధాన సూత్రధారిగా ఉన్నారని, ఈయన మన కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రు గ్రామవాసి కావడం మనందరం గర్వించదగ్గ విషయమని అన్నారు.మహాత్మా గాంధీ ప్రోద్బలంతో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య గారు అని ,మన దేశ ప్రజలు అందరూ ఈ త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తారని అన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్డర్ కాపీలు పంపిణి



**తిరువూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** రైతు బజార్ లో ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, తిరువూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనితరైతు బజార్లో షాపులు నిర్వహణకు డ్వాక్రా సంఘాల సభ్యులు 11 మందికి ఆర్డర్ కాపీలు పంపిణీ చేశారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావురైతు బజార్ మొత్తాన్ని పరిశీలించి జాగ్రత్తగా కూరగాయలను విక్రయించాలని దుకాణదారులకు సూచించారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో తిరువూరు మున్సిపల్ చైర్మన్ కొలికపోగు నిర్మల, ఎన్టీఆర్ జిల్లా AD రాజాబాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుక్కడపు నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవరోజు బ్రెస్ట్ ఫీడింగ్ వీక్



**పెడన,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా పెడన మండలంలోని ఎస్ వి పల్లి గ్రామ అంగన్ వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. (వరల్డ్ ?బ్రెస్ట్‌ఫీడింగ్ ?వీక్ ) ప్రతి సంవత్సరం ఆగస్టు?1 నుండి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుంది. 1992లో ప్రారంభించి అంతర్జాతీయ కార్యక్రమంగా రూపు దిద్దుకుంది.దీని ముఖ్య ఉద్దేశం పిల్లలకు జననానంతరం తల్లిపాలు ఇవ్వడం తొలుత 6 నెలల పాటు ప్రత్యేక?తల్లిపాలు ఆ తరువాత పోషకాహారం సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీని ద్వారా శిశువుల ఆరోగ్యం మాతృ ఆరోగ్యం రోగనిరోధక శక్తి భావోద్వేగ బంధం ఆహార భద్రత వంటి అంశాలపై దృష్టి పెట్టబడింది.అందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు సాధ్యమైనంత వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిందిగా సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ సూచించారు. ఈ సందర్భంగా కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు .ఏఎన్ఎం శిరీష అంగన్వాడి టీచర్లు బి గ్రేస్ కె సీతమ్మ ఎస్ సునీత పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నాలుగు ఐదు ఆరు వార్డులకు సంబంధించి కూడా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో 8వ వార్డు సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా 6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యుమ్ సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కించపరిచిన వారిని... పరామర్శించడం సిగ్గుచేటు

**● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



**అమరావతి,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఒక్క మహిళా నేత కూడా లేకుండా జగన్ మహిళలను నీచంగా తిడుతూ కించపరిచిన కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించడం ఏమిటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రములో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన ప్రసన్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు ఆ పార్టీ మహిళా నేతలకు కూడా నచ్చలేదని అందుకే ఒక్కరు కూడా జగన్ జగన్ దగ్గర లేరని ఆయన అన్నారు. ఒక ప్రజా నాయకుడికి ఉండవలసిన లక్షణం ఒక్కటి జగన్ మోహన్ రెడ్డికి లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించిన ప్రజా నాయకుడు చెల్లి వరుసయే ఒక మహిళా వ్యక్తిత్వాన్ని హసనం చేసేలా నీచపు వ్యాఖ్యలు చేసి సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ప్రసన్న కుమార్ రెడ్డి లాంటి వ్యక్తిని జగన్ పరామర్శించడానికి వచ్చాడంటే మహిళల మీద జగన్ కు ఎంత గౌరవం ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. వైసీపీ పార్టీకి, ఆ పార్టీ అధినేతకు మహిళల మీద చులకనభావానికి ఇది నిదర్శనం కాదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళ జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారని అసలు నీకు సిగ్గు ఉందా ? అని అంటున్నారని ఆయన తెలిపారు. ఒక మహిళా శాసనసభ సభ్యురాలి పై ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు కోర్టు సైతం తప్పు పట్టాయని అయినా జగన్మోహన్ రెడ్డికి తప్పుగా కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ పార్టీ అంటే ఇచ్చుట నీచులకు, అవినీతిపరులకు అరాచకవాదులకు, బెట్టింగ్ ముఠాకు, గంజాయి బ్యాచ్ కి, హంతకులకు ఓదార్పు అందించబడుతుందని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. పబ్లిక్ లో మహిళపై నీచంగా వేకలు చేసిన నేతలపై వైసీపీ పార్టీ ఏనాడు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. చచ్చిన పార్టీని బ్రతికించడానికి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి వాళ్ళని ఓదార్చుకుంటూ డ్రామాలాడుతున్నాడని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షణం తీరిక లేకుండా రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతుంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం బాధ్యత లేకుండా జైళ్ల చుట్టూ, ఖైదీల చుట్టూ, రౌడీల చుట్టూ తిరుగుతూ వాళ్లను పరామర్శించటం సిగ్గుచేటని అన్నారు. జగన్మోహన్ రెడ్డి జైలు యాత్రల చేస్తూ చరిత్ర సృష్టిస్తున్నాడని లిక్కర్ కేసులో అడ్డంగా దొరికిపోయిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న జైలు అన్ని తిరుగుతూ ఎక్కడ ఫెసిలిటీ బాగున్నాయో చూసుకుంటున్నాడని ఆయన వెద్దేవా చేశారు. ఆస్తి కోసం తల్లి, చెల్లెల మీద కేసులు వేసిన నికృష్ట మనిషి ఈభూమి మీద ఎవరైనా ఉన్నారు అంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో ప్రజలు ఛీ కొట్టారని జనాలు లేక ఒకరికి 500 రూపాయలు ఇచ్చి జనాన్ని తెచ్చుకున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రములో ఐదేళ్లు జగన్ విధ్వంసం దోపిడి చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని పాతర్లరమేష్ విమర్శించారు.

# తల్లిపాలు అమృతంతో సమానం-ఎ. శ్రీలక్ష్మి

**● కొత్తగూడెం గ్రామంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం**





**మైలవరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తల్లిపాలు అమృతంతో సమానమని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని పుల్లూరు సెక్టార్ సూపర్వైజర్ ఎ. శ్రీలక్ష్మి అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పుల్లూరు గ్రామ శివారు కొత్తగూడెం గ్రామం లో గర్భవతులు,బాలింతలు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి శనివారం అవగాహన కల్పించారు.ఆగష్టు 1 నుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతున్నా యని ఆమె తెలిపారు.తల్లిపాలు పిల్లల మెదడు అభివృద్ధి కి ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉండడానికి దోహదపడతా యన్నారు.తల్లిపాలు తాగే శిశువుల్లో యాంటీ బాడీస్ వృద్ధిచెంది ఇన్ఫెక్షన్స్ న్యూమెనియా డయోరియా వంటి వ్యాధులు శోకవని తెలిపారు.శిశువు జీర్ణ వ్యవస్థ అభివృద్ధికి దో హదపడే పదార్థాలు విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తాయన్నారు. బిడ్డకు పాలిచ్చే తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ కాన్సర్ వచ్చే అవకాశాలు చాలం తక్కువ అని వివరించారు. అనంతరం తల్లులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టాటా ట్రస్ట్ విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ బ్లాక్ కో ఆర్డినేటర్ భూలక్ష్మీ,ఏ ఎన్ ఎం వేంకటేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్త సి హెచ్ ఉషశ్రీ ,ఆశ వర్కర్లు, పోషణ్ సఖీ సిహెచ్ ఉషా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు..




**నూజివీడు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని విజయకుమారి మాట్లాడుతూ 1876 ఆగష్టు 2 న జన్మించారని, ఆయన తల్లిదండ్రులు హను మంతురాయుడు, వెంకట రత్నం అని విద్యార్థులకు తెలిపారు. భారత స్వాతంత్ర పోరాట యోధుడు, భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో తనదైన పాత్రను పోషించారని, రచయితగా, భూ విజ్ఞాన శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, వ్యవసాయదారుడుగా, బహు బాషా వేత్తగా ఆయన దేశానికి అత్యున్నతమైన సేవలు అందించారన్నారు. ఆయన 19వ సంవత్సరములో ఆర్మీలో చేరారని, 1921 గాంధీజీ విజయవాడ పర్యటన సంధర్భముగా పింగళి వెంకయ్య భారత జాతీయ జెండాను రూపొందించి గాంధీజీకి అందించారన్నారు. తెలుగు ఉపాధ్యాయిని మంగలక్ష్మి మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను రాజ్యాంగ సభ 1942 జూలై 22 వ తేదీన అధికారికంగా తుది రూపంలో స్వీకరించినదని తెలిపారు. 1963 లో పింగళి వెంకయ్య మరణించారని, మన కేంద్ర ప్రభుత్వం 2009లో పింగళి వెంకయ్య గౌరవార్ధము తపాలా బిళ్ళను విడుదల చేసిందన్నారు.1995 హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఆయన కృషి, నిబద్ధత, భావి తరాలకు నిదర్శనము అని తెలిపారు. వ్యాస రచన పోటీల్లో ప్రధమ స్థానంలో చైతన్య లక్ష్మి, ద్వితీయ స్థానంలో నాగ వెంకట భానుశ్రీ, తృతీయ స్థానంలో లక్ష్మి శ్రీనివాస్ లు సాధించగా వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు నాగేంద్రం, నాగరాజు, మల్లేశ్వర రావు,శ్రీ మంగ లక్ష్మి, ఫిలో మిన, జాస్మిన్ ఫిజికల్ డైరక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

# జల వ్యవస్థలను సంరక్షించుకోవాలి

**● న్యాయస్థానం ఆదేశాలు అమలు చేయాలి ● జేసీ రాహుల్ మీనా**



**కాకినాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** జిల్లాలో కబ్జాకు గురైన వివిధ శాఖలకు చెందిన వాటర్ బాడీస్, టాంక్ బెడ్లలో ఆక్రమణలను తొలగించి జల వ్యవస్థలను సంరక్షించేందుకు పటిష్టమైన చర్యలను సమిష్టిగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్టు హాలులోచెరువులు, కాలువలు, డ్రయిన్లు, వాగులు తదితర వాటర్ బాడీస్ సంరక్షణకు ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రాగు, సాగునీటి అవసరాల కొరకు నిర్ధేశించిన వాటర్ బాడీల ఆక్రమణల కారణంగా నీటి నిల్వ, నియంత్రణలు వ్యవస్థలు విచ్ఛిన్నమై నీటి కొరతతో బాటు, సహజ ప్రవాహాలకు అవరోధాలు ఏర్పడి అవాంఛనీయమైన ముంపు, మురుగు సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల నివారణకు సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను పటిష్టంగా అమలు చేసేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో వాచ్ డాగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గడచిన మే నెలలో జరిగిన జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు రికార్డుల ప్రకారం కాకినాడ జిల్లాలో మొత్తం 21,185.95 ఎకరాల విస్తీర్ణంలో 2670 వాటర్ బాడీలు, టాంక్ బెడ్లను ఆర్డిఓలు గుర్తించారని, వీటిలో 327 వాటర్ బాడీలు, ట్యాంకులకు సంబంధించి 1,548 ఎకరాల విస్తీర్ణం ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా గమనించినట్లు చెప్పారు. ఇప్పటి వరకూ 2.49 ఎకరాల ఆక్రమణలను తొలగించామని, మిగిలిన ఆక్రమణలను కూడా సత్వరం తొలగించేందుకు డివిజన్, మండల రక్షణ కమిటీలు చర్యలను ముమ్మరం చేయాలని మీనా ఆదేశించారు. జిల్లాలోని అన్ని వాటర్ బాడీల ప్రస్తుత స్థితిగతులపై ఈ కమిటీలు సమగ్ర పరిశీలన చేపట్టాలని, ఇందుకు సోమవారం నాటికి డివిజన్ స్థాయిలోను, 15వ తేదీ లోపు డివిజన్ స్థాయిలోను రక్షణ కమిటీల సమావేశాలు జరిపి సర్వే నిర్వహణకు షెడ్యూల్ను సమర్పించాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల్లో ఈ షెడ్యూల్ ప్రకారం వాటర్ బాడీల పరిశీలన, సర్వేలు పూర్తి చేసి, వాటి విస్తీర్ణం, హద్దులను, ఏ శాఖకు చెందినవో వివరాలు ప్రకటిస్తూ అన్ని వాటర్ బాడీల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే నిర్ధారణ అయిన ఆక్రమణలకు సంబంధించి కబ్జాదారులకు నోటీసులు జారీ చేసి, ఆక్రమణల తొలగింపుకు చట్టప్రకారం చర్యలు చేపట్టాలనిజేసీ మీనా ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జె వెంకట్రావు, డిపిఓ వి రవి కుమార్, పెద్దాపురం ఆర్డిఓ కె శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, కాలుష్య నియంత్రణ మండలి, కుడా, డ్రైనేజి, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డా. కొల్లూరికి మరో అరుదైన అత్యున్నత పురస్కారం వైశ్య రత్న జాతీయ అవార్డుకు ఎంపిక !



**పెడన,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, సమాజ సేవకులు, ప్రజా సేవకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా చేస్తున్న నిస్వార్థ సేవలకు డా. కొల్లూరి కి అత్యున్నత గౌరవ పురస్కారం లభించింది. హైదరాబాద్ కి చెందిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వ్యవస్థాపకులు కొంపల్లి సత్యనారాయణ సేవా రంగంలో డా. కొల్లూరి ని వైశ్య రత్న జాతీయ అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది. హైదరాబాద్ కి చెందిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ వారు ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డా. కొల్లూరి వైశ్య రత్న జాతీయ అవార్డు అందుకోనున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరి కి అభినందనలు తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రైతన్నలకు గొప్ప వరం



**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రైతు భరోసా సెంటర్ నందు వ్యవసాయ శాఖ ఏడి శశికళ నిర్వహించిన కార్యక్రమంలో కూటమి సభ్యులు పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ యోజన మొదటి విడత నగదు జమ కార్యక్రమంలో భాగంగా టిడిపి బిజెపి జనసేన నాయకులు హాజరయ్యారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను ), ఆకుల రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాం రాంబాబు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి: సిపిఐ



**విజయనగరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** 28వరాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ పి కామేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం విజయనగరంలో అమర్ భవనంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వందేళ్ళ ఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఒంగోలు పట్టణంలో 28వ మహాసభలు ఈనెల 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్నామని, 23వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు మహా ప్రదర్శన,బహిరంగ సభ చేపట్టనున్నామని బహిరంగ సభలో సిపిఐ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు పురం అప్పారావు అధ్యక్షత వహించారు. బొబ్బిలిపట్నంలో జూలై నెలలో మహాసభలు , చేసిన తీర్మానాల్లో కార్యవర్గంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ వివరించారు. రాష్ట్ర మహాసభ సందర్భంగా ప్రచారం నిర్వహించి పెద్ద సంఖ్యలో పార్టీ సానుభూతి పరులు, కార్యకర్తలు పాల్గొనేలా కార్యవర్గ సభ్యులందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బుగత.అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల.నీలకంటేశ్వర్ యాదవ్ , బుగత.పావని, కోట.అప్పన్న, ఎస్.రంగరాజు, దేగల. అప్పలరాజు, బాయి.రవణమ్మ, మునకాల.శ్రీనివాసరావు, బాలి.గౌరినాయుడు లు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు ఆధ్వర్యంలో తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలింపు - ఎమ్మెల్యే కొలికిపూడి



**తిరువూరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పెద్దవరం గ్రామం ఆంధ్రా నుండి తెలంగాణకు టీడీపీ నాయకుల కనుసన్నల్లో అక్రమంగా ఇసుక తెలంగాణకు తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న టీడీపీ నేతలు. విజయవాడ పార్లమెంట్ ప్రజా ప్రతినిధి అనుచరులకు చెక్ పెట్టే క్రమంలో మరోసారి రంగంలో దిగిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్పెద్దవరం గ్రామంలో ఇసుక అక్రమాలకు తెరదీసిన టీడీపీ నాయకులైన గంద్ర హరినాథ్, నన్నపనేని సాయికృష్ణ గ్రామంలో నిల్వచేసిన ఇసుక డంపింగ్ లను గ్రామస్తులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడిమైలవరం ఏసిపితో ఫోన్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల తిరువూరులో ఇటీవల ఘర్షణకు పాల్పడిన గంజాయి బ్యాచ్ నే అక్రమాలకు పాల్పడుతున్నారు. తెలంగాణకు గ్రామ శివారుగా ఉన్న సరిహద్దులో కాకుండా మరో ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై ఏసిపితో ప్రస్తావించిన ఎమ్మెల్యే.ఒకే వ్యక్తి పేరుతో అధిక సంఖ్యలో ఇసుక నమోదు చేసి తెలంగాణకు తరలిస్తున్నారన్న ఎమ్మెల్యే కొలికపూడి ఇసుక అక్రమ రవాణాకు కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి హామీ ఇవ్వడంతో అక్కడినుండి నిష్క్రమించిన ఎమ్మెల్యే కొలికపూడి..

# స్వమిత్వ పథక పురోగమనానికి ప్రతి ఒక్కరూ సహకరించండి

**-గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు**




**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్వమిత్వా పథకం అమలకు అధికారులు ప్రజల వద్దకు వచ్చినప్పుడు ఇల్లు,స్థలం యజమానులు హక్కుల పత్రం జారీ చేసేందుకు కొలతలు వేసే సమయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్వామిత్వ గ్రామ సభ కార్యక్రమం ఆమె అధ్యక్షతన జరిగింది. ఖాళీగా ఉన్న భూములకు మరియు పూర్వీకుల వలన ప్రాప్తించిన నివాస గృహాలకు యాజమాన్య హక్కు పొందాలంటే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అధికారులకు సహకరించాలన్నారు. వారసత్వంగా వచ్చే స్థలాలకు ఎలాంటి హక్కులు లేని కుటుంబాలకు ఈ పథకం సర్వే ద్వారా ఆస్తులు విలువ తెలియజేస్తూ సర్వే అనంతరం రిజిస్టర్ భూములకు సమానంగా అందజేయడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కుమార్, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, వైసిపి నాయకులు ఎస్ కోటేశ్వరరావు, మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కాంప్లెక్స్ లో నూతన పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రారంభం...



**కూకట్ పల్లి ఆగస్టు2 (వార్తా ప్రభ):**కూకట్ పల్లి లోని కోర్టు కాంప్లెక్స్ లో నూతనంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ డిస్టిక్ సీజన్ జడ్జి ఎం వెంకటేశ్వరరావు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని, న్యాయవాదులకు కక్ష్యదారులకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కె.పి.హెచ్.బి. కాలనీ పరిసర ప్రాంత వాసులు పోస్టల్ సౌకర్యాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి ఓ, బార్ అసోసియేషన్ సభ్యులు సాగర్ దానప్ప, సికింద్రాబాద్ డివిజన్ పోస్ట్ ఆఫీస్ సీనియర్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, కూకట్పల్లి డిస్టిక్ ఎంఎం ప్రెసిడెంట్ పిజి రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుభాష్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్స్ ఇన్స్పెక్టర్ నరసింహులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కె.పి.హెచ్.బి. కాలనీలో సీనియర్ సిటిజన్స్ రజతోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి ఆగస్టు 2 (వార్తాప్రభ):**కె.పి.హెచ్.బి. కాలనీ మూడవ ఫేస్ లోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం వారి రజదోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించి మెమొంటోను అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి,కార్యదర్శి జి.పి కోటేశ్వరరావు, క్రీడా శాఖ కార్యదర్శి సి.సదా శివ రెడ్డి, కోశాధికారి వెంకటయ్య, సభ్యులు నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కార్యకర్తలు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి.

### కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి ఆగస్టు 2 (వార్తాప్రభ):**సోషల్ మీడియా కార్యకర్తలు సమర్ధవంతంగా పని చేయాలని, పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా ప్రజలకు చేరుతుందని అలాంటి మీడియాను మీరు ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాయిస్ ను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అయన కమిటీ సభ్యులు నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. త్వరలోనే నియోజకవర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామ నీ బండి రమేష్ తెలియజేశారు.

## పింగళి వెంకయ్య 149వ జయంతి

**జగ్గయ్యపేట ఆగష్టు 2 (వార్తప్రభ )** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు పింగళి. వెంకయ్య 149వ జయంతి ని శనివారం ఘనంగా నిర్వహించటమైనది. ఈసందర్భంగా ప్రదానోపాద్యాయుడు రమేష్ బాబు మాట్లాడుతూ వెంకయ్య కృష్ణా జిల్లా భట్లపెనమర్రు గ్రామంలో 1876 ఆగష్టు2వ. తారీఖున జన్మించారని ఆయన గొప్ప దేశభక్తుడని మన దేశానికి ఒక ప్రత్యేక పతాకం ఉండాలని భావించి 1921 లో గాంధీ స్ఫూర్తితో మూడు రంగుల పతాకాన్ని (కాషాయం పైన ,మద్యలో తెలుపు క్రింద ఆకుపచ్చ)రూపొందించారని అదే తర్వాత భారతజాతీయ పతాకంగా రూపొందని వివరించారు. ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, పద్మావతమ్మ,, ఆయా వెంకట్రావమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సమస్యలపై మౌలిక సదుపాయాలపై తక్షణమే చర్యలు తీసుకోండి.

### తెల్లవారుజామున ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులతో కలిసి కాలనీలలో పర్యటన






**శేరిలింగంపల్లి,ఆగష్టు 2 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప మరియు పరిసర ప్రాంతలలో ఏ.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీకాంత్,జిహెచ్ఎంసీ వివిధ శాఖల అధికారులతో కలిసి తెల్లవారుజామున ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లు,కాలనీలు,బహిరంగ ప్రదేశాల్లోని చెత్తను,మురుగు కాలువలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఆకతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగ వెంటనే సంబంధిత అధికారులకు ఎటువంటి సమస్య తలెత్తకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమలు పుట్టకుండా,కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవ్ లో భాగంగా స్థానిక ప్రజలకు అధికారులు,సిబ్బంది అవగాహన కల్పించాలని కార్పొరేటర్ సూచించారు.ప్రజలందరూ పరిశుభ్రత బృందాలకు సహకరించాలని,పబ్లిక్ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయవద్దని,పరిశుభ్రమైన వాతావరణం వ్యాధులను వ్యాప్తిని అరికట్టేందుకు,ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని స్థానిక ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకట్ రమణ,జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్,ఏంటమలజీ ఏఈ తనూజ,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళవెంకటేశ్వర్లు,పురం విష్ణువర్ధన్ రెడ్డి,సౌజన్య, సారయ్య గౌడ్,శానిటేషన్ స్టాఫ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదు

### రజకుల ఇళ్ల స్థలాల భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, గత కొన్నేళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ నిలువ నీడ కోసం ప్రభుత్వాలతో పోరాడి గెలుచుకున్న రజకుల ఇళ్ల స్థలాలను కొంతమంది భూకబ్జాదారులు యధేచ్ఛగా ఆక్రమించుకుని రాజ్యమేలుతున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోగుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలువురు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం సర్వే నంబర్ 137/1 లోని రజకుల స్థలాలలో కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1986లో ప్రభుత్వం రజకుల కోసం 5 ఎకరాల 20 కుంటల భూమి కేటాయించగా కొందరు ఇల్లు నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నామని, అది ప్రభుత్వ భూమిని గతంలో మండల తహసిల్దారు అందులో ఇల్లు నిర్మించుకోవడానికి వీల్లేదని చెప్పి పంచాయతీ కార్యదర్శి విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు ఇస్తే రజకులంతా ఏకమై హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నామని తెలిపారు. సదరు హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇంటి పన్నులు చెల్లిస్తూ కరెంటు కోసం అనుమతి తెచ్చి కరెంటు కూడా సప్లై తీసుకున్నామని, అక్కడ నివాసం ఉంటున్న పలువురు రజకులకు ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. కానీ రజకులు పట్ల చుంచుపల్లి మండల తాసిల్దార్ కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ రజకులు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ అధికారులు కూడా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ రజకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం జేఏసీ నాయకులు బాపనపల్లి సత్యవతి, నిమ్మటూరి మోహనరావు, చిదిమల్ల రాజశేఖర్, కనతాల శ్రీన, ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### కూకట్ పల్లిలో పిల్లలకు ఉచిత దంత వైద్య శిబిరం ప్రత్యేక అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ హిమాయత్ నగర్ శాఖ అధ్యక్షుడు మధు ప్రవీణ్‌కుమార్







**కూకట్‌పల్లి, ఆగస్టు 2 (వార్తాప్రభ):** పిల్లల దంత సంరక్షణకు ప్రాధాన్యమిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం కూకట్‌పల్లిలోని బిజీ బీస్ ప్లే స్కూల్‌లో మెగా ఉచిత దంత వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు యాజమాన్యం, సిబ్బందికి కూడా ఉచితంగా దంత పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఆరేళ్ల లోపు చిన్నారుల కోసం ప్రత్యేక పరీక్షా విభాగం ఏర్పాటు చేశారు. దంత నిపుణులు పిల్లల దంతాలను పరీక్షించి తగిన సూచనలు అందించడంతో పాటు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. టూత్‌పేస్ట్‌లు, బ్రష్‌లు, ఆట వస్తువులు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఈశాన్వి డెంటల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది.డాక్టర్ రితేష్, డాక్టర్ జ్యోష్న, డాక్టర్ స్రవంతి బృందం సేవలందించారు. పిల్లలలో ఉన్న దంత సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించారు. తల్లిదండ్రులకు దంత ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి సహకారం అందించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అధ్యక్షుడు మధు ప్రవీణ్‌కుమార్‌కి యాజమాన్యం, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన ను ప్రశంసించారు.

## ఆగస్టు 4న జర్నలిస్టుల డిమాండ్స్ డే జయప్రదం చేయండి : ఏపీ డబ్ల్యూ జెఎఫ్

**కాకినాడ ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆగస్టు 4వ తేదీన జర్నలిస్టుల డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీ డబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రాల్లో 4వ.తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టరుకు జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, అక్రిడిటేషన్ల జీవో జారీ తదితర జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఫెడరేషన్ ఈ కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. కావున జిల్లాలోని వివిధ పత్రికలు,మీడియా సంస్థలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరూ 4వ తేదీన జిల్లా కలెక్టరు కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

## పోలీసు కస్టడికి సృష్టి కేసు నిందితులు

**సికింద్రాబాద్.ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గాంధీ ఆస్పత్రిలో సృష్టి కేసు నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గోపాలపురం పోలీసులు, కోర్టు అనుమతితో సృష్టి కేసు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. కేసులో ఏ3 గా ఉన్న విశాఖ సృష్టి కేంద్ర మేనేజర్ కళ్యాణి, ఏ6 గా ఉన్న అస్సాం నివాసి ధన శ్రీ సంతోషి లను కస్టడీలోకి తీసుకున్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై డిఎల్ పీవో కి ఫిర్యాదు చేసిన సర్పంచ్

**అమలాపురం ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమలాపురం మండలం పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ నీ గ్రామంలో ఈనెల ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి పిలవకపోవడంతో. అమలాపురం డిఎల్పిఓ బొజ్జా రాజుకు ఆమె శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఒక టిడిపి నాయకుడు ఇంటి వద్ద శుక్రవారం జరిగిన పెన్షన్ల కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం తనను పిలవలసి ఉందని.అయినప్పటికీ తనను ఆహ్వానించలేదని ఆమె ఆరోపించింది. కుల వివక్షత కారణంగా తనను పిలవకుండా అవమానపరిచారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.ప్రోటోకాల్ ఉల్లంఘనపై అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరుకు తాను ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపింది. డి ఎల్ పి ఓ ను కలిసిన వారిలో ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు చొల్లంగి సుబ్బిరామ్,వాసంశెట్టి శ్రీను,దొంగ ఆంజనేయులు, అప్పారి లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీటీసీ దాసరి నాగేశ్వరరావు, పంచాయతీ వార్డు సభ్యులు ఉన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## యూ.పి. హెచ్. సి.అభివృద్ధికి ఎమ్మెల్యే వివేకానంద్ తోడ్పాటు అభినందనీయం..

### ప్రాథమిక వైద్య సేవల పునరుద్ధరణకు సహకారం అందిస్తాం - ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యు పి హెచ్ సి) అభివృద్ధి కోసం శనివారం వైద్యాధికారి డా. నవనీత, ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్, ఏఎన్ఎం సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే శ్రీ కే.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు, ఆధునీకరణ అవసరాలను ఆమె వివరించారు. గతంలో పానీం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సహాయపడ్డారని ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అవి పాక్షికంగా ధ్వంసమై మరమ్మతులకు అవసరం ఏర్పడిందని తెలిపారు. విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, అవసరమైన మౌలిక వసతుల పునరుద్ధరణకు తగిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఆసుపత్రి సేవలు మరింత మెరుగవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా... అనిల్ రెడ్డి



**కూకట్ పల్లి ఆగస్టు2 (వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ అన్ని కాలనీల, బస్తీలకు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ అసోసియేషన్ ఆఫీస్ అభివృద్ధి కోసం 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో డివిజన్ల వారీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని డివిజన్ అభివృద్ధి విషయంలో తన వంతు పాత్ర ఉంటుందని తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట సంజీవిని - ఎమ్మెల్యే కే.పి.వివేకానంద..



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 129 సూరారం డివిజన్ నెహ్రూ నగర కు చెందిన మహమ్మద్ ఉజైర్ కి రూ. 2లక్షలు, సంజయ్ గాంధీ నగర్ కు చెందిన మహేష్ కుమార్ పట్నాయక్ కు రూ. 1 లక్ష విలువగల ఎల్ ఓ సి చెక్కులను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద చొరవతో సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా మంజూరు చేయించి స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ శనివారం లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సిద్ధికి, ప్రభుదాస్, రవి పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ని కలిసిన బిజెపి మంథని నాయకులు

**మంథని, ఆగష్టు 2, (వార్తాప్రభ)** ఈనెల 5వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ని మంథని నియోజకవర్గం లోని బిజెపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంథని నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చించి రాష్ట్ర అధ్యక్షుని కార్యక్రమం గురించి సమాలోచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ , రామగిరి మాజీ మండల అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్, మంథని మాజీ మండల అధ్యక్షులు బోయిని నారాయణసిరిపురం శ్రీమన్నారాయణ, మహాముత్తారం మాజీ మండల అధ్యక్షులు పిల్లమర్రి సంపత్ లు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బీజేపీ అధ్యక్షుడిగా యోగి?

ఇపుడు ఎక్కడ చూసినా యోగీ ఆదిత్యనాథ్ పేరు మారుమోగుతోంది. బీజేపీకి ఆయన ఆశాకిరణంగా కనిపిస్తున్నారు అని అంటున్నారు. మీడియాకు పెద్దగా రాని యోగి ఇపుడు మీడియాలో తెగ నలుగుతున్నారు. ఇదంతా ఎందుకు ఏమిటి అన్నదే చాలా ఆసక్తిని కలిగిస్తోంది. మోడీ ప్రధానిగా ఉండగానే యోగీ పేరు వారసుడిగా తెర పైకి వస్తోంది. మోడీ చేతిలో ఇంకా నాలుగేళ్ళ పాటు అధికారం ఉంది. మరి యోగిని జాతీయ రాజకీయాల్లోకి ఎపుడు తీసుకుని వస్తారు అంటే దానికే ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహ రచన సాగుతోంది అని అంటున్నారు. బీజేపీ అధ్యక్ష పీఠాన్ని ఎందరో ఉద్దండులు అధిరోహించారు. వాజ్ పేయ్ అద్వానీ, మురళీ మనోహర్ జోషీ వంటి వారు పార్టీ సారధ్యాన్ని నిర్వహించారు. ఇపుడు జాతీయ అధ్యక్ష పీఠం అయితే కొత్త నేత కోసం ఎదురుచూస్తోంది. జేపీ నడ్డా కాలపరిమితి ముగిసిపోయింది అయినా ఆయనే కంటిన్యూ అవుతున్నారు. మరి కొత్త సారధిగా ఎవరు వస్తారు అన్న దాని మీద చర్చ అయితే తీవ్రంగానే ఉంది. ఈ నేపధ్యంలో యోగీ పేరు ఈ కీలక పదవి విషయంలో వినిపించడం విశేషం. ఆర్ఎస్ఎస్ మాతృ సంస్థ. బీజేపీ నేతలు అంతా దాదాపుగా అందులో నుంచి వచ్చిన వారే ఉంటారు. అలాంటి ఆర్ఎస్ఎస్ బీజేపీలకు మధ్య గ్యాప్ ఉందా అంటే జరుగుతున్న పరిణామాలు అలాగే ఉన్నాయని అంటున్నారు. మరో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ బీజేపీల మధ్య విభేదాలు అంటూ వస్తున్న వార్తలు అయితే బీజేపీని కలవరపెడుతున్నాయి. ఇక ఆర్ఎస్ఎస్ కి మోడీని దింపేయాలని ఉందని కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. నిజంగా మోడీకి ఆర్ఎస్ఎస్ కి మధ్య అంత అంతరం ఎందుకు ఏర్పడింది అన్నది మరో చర్చగా ఉంది. ఈ మధ్యనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవంత్ ఒక సంచలన ప్రకటన చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి హుందాగా తప్పుకోవాలని ఆయన అందులో సూచించారు. మోడీకి చూస్తే సెప్టెంబర్ తో 75 ఏళ్ళు పూర్తి అవుతాయి. దాంతో ఆయన మీదనే గురి పెట్టి మరీ ఈ తరహా ప్రకటన చేసి ఉంటారా అన్న చర్చ సాగుతోంది. ఇక 75 ఏళ్ళకు రాజకీయాలకు దూరం అన్న నిబంధన గతంలో బీజేపీలో పెట్టి పెద్ద నాయకులు చాలా మందిని పక్కన పెట్టేశారు. మోడీ వచ్చిన తరువాతనే అది జరిగింది. మరి బీజేపీలో నిబంధనలు అన్నీ అందరికీ సమానంగానే ఉండాలని ఆర్ఎస్ఎస్ అంటోంది అని చెబుతున్నారు. ఇంకో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ కి కేంద్ర మంత్రిగా ఉన్న అమిత్ షాకి కూడా పడటం లేదు అన్న వార్తలు వినవస్తున్నాయి. కేంద్రంలో మోడీ ప్రధానిగా ఉన్నా ప్రభుత్వంలో అసలైన చక్రం తిప్పుతోంది అంతా అమిత్ షాయే అన్నది కూడా ప్రచారంలో ఉంది. ఇక పార్టీ సైతం అమిత్ షా నియంత్రణలోనే చాలా ఏళ్ళుగా ఉంది ఈ విధంగా అత్యంత శక్తిమంతుడుగా అమిత్ షా కాషాయ దళంలో ఉన్నారు అయితే బీజేపీ సిద్ధాంతాల ప్రకారం చూస్తే వ్యక్తులు ఎపుడూ బలవంతులుగా ఉండరు, వ్యవస్థ మాత్రమే బలంగా ఉంటుంది. దానికి భిన్నంగా బీజేపీ పోకడలు సాగడంతోనే అమిత్ షాతోనూ ఆర్ఎస్ఎస్ కి పడడం లేదని అంటున్నారు. ఢ్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాకు చాన్స్ వచ్చింది. అది ఎలా అంటే ఆర్ఎస్ఎస్ వల్లనే అని అంటున్నారు. నిజానికి ఈ కీలక పదవి విషయంలో మోడీ అమిత్ షా ఆలోచనలు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు బీజేపీలో ఉన్న వారిలో ఒకరిని ఎంపిక చేయాలని మోడీ అమిత్ షా చూస్తే ఆర్ఎస్ఎస్ చక్రం తిప్పి రేఖా గుప్తాకు దక్కేలా చూసింది. అది ఒక ఎపిసోడ్ మోడీ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ గా సాగింది అని అంటున్నారుబీజేపీ జాతీయ అధ్యక్ష పీఠం మీద ఎవరిని కూర్చోబెట్టాలి అన్న దాని మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అయితే సంఘ్ నుంచి వచ్చిన వారికే ఇవ్వాలని అంటోంది. బీజేపీ పెద్దలైన మోడీ అమిత్ షా మదిలో వేరే పేర్లు ఉన్నాయట. ఒక మహిళను తెచ్చి ఆ పదవిలో కూర్చోబెడితే సంఘ్ ని ఆ విధంగా నియంత్రించగలమని మోడీ షా వ్యూహరచన చేస్తున్నారు అని అంటున్నారు. అయితే ఇపుడు మరో ప్రచారం వెలుగు చూస్తోంది. యూపీ వంటి దేశానికి గుండెకాయ లాంటి పెద్ద స్టేట్ కి సీఎం గా ఉన్న యోగిని తప్పించాలని చాలా కాలంగా మోడీ షాలు చూస్తున్నారు అని ప్రచారంలో ఉంది ఇపుడు ఆయననే ఏకంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని చేయడం ద్వారా ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ప్లాన్ అమలు చేయాలని చూస్తున్నారుట. ఆర్ఎస్ఎస్ వ్యక్తి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అన్న సంఘ్ మాట నెగ్గించినట్లు అవుతుంది అలాగే యూపీ సీఎం పదవి నుంచి యోగిని తప్పించినట్లు అవుతుందని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. మరి ఈ ప్రచారం కనుక నిజమైతే మాత్రం యోగీ యూపీకి టాటా చెప్పేయాల్సిందే అని అంటున్నారు.

## విలువైనది జ్ఞానము



జీవితాన జ్ఞానము
ఎంతైనా ముఖ్యము
పరికింప వెలలేనిది
ఇల అమూల్యమైనది
లేకుంటే జ్ఞానము
చూడంగా శూన్యము
తెస్తుంది గౌరవము
తరుము అంధకారము
ఘనమైనది జ్ఞానము

ఇవ్వాలోయ్ ప్రథమము
ఎక్కించును అందలము
మార్చుకోయ్ జీవితము
అంతులేని జ్ఞానము
ఆర్జించుము అమితము
నిలబెట్టును నామము
ఇచ్చును అగ్ర స్థానము

**గద్వాల సోమన్న,**
9966414580

# మంచి పుస్తకంతో సమాజంలో మార్పు సహజం

- మంచి పుస్తకాలను ప్రభుత్వం యువత దగ్గరకు తీసుకెళ్ళాలి
- 'రమణీయం' గ్రంధావిష్కరణ సభలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి









**విజయవాడ పశ్చిమ ఆగస్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంచి పుస్తకంతో సమాజంలో మార్పు సహజంగా వస్తుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం విజయవాడ కొత్తపేట కెబిఎన్ కళాశాల లైబ్రరీ రీడింగ్ హాలులో యేమినేని వెంకటరమణ రచించిన 'రమణీయం' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మంచి పుస్తకాలు జీవితాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయన్నారు. కొన్ని పుస్తకాలు చదవడం వల్ల భావోద్రేకాలు కలుగుతాయని, అలాంటి పుస్తకాల జోలికి యువత వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఎస్ కె పి వి వి విద్యాసంస్థల ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి. నారాయణరావు పుస్తకాన్ని సమీక్షిస్తూ అర్ధపర్థం లేని రచనలు విస్తృతంగా వస్తున్న నేటి తరుణంలో రమణ రాసిన 'రమణీయం' పుస్తకంలో అర్థం పరమార్థం వున్నాయన్నారు. ఇందులోని రచనలన్నీ సమకాలీన సమస్యలపై ఎక్కుపెట్టిన బాణాలేనన్నారు. అందుకే ఈ రచయితను సామాజిక రచయితగా నేను ప్రకటిస్తున్నానన్నారు. కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాసు జ్యోతి ప్రజ్వలన చేసిన ఈ సభకు సుప్రసిద్ధ రచయిత డాక్టర్ యం. ప్రభాకర్ అధ్యక్షత వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, వ్యాపారవేత్తలు చెవులు ఆంజనేయులు, చింతలపూడి సత్యనారాయణ, గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్.సూర్యారావు తదితరులు రమణీయం గ్రంథం సారాంశాన్ని,దానిలో ఉన్న సమకాలీన సమస్యలపై రచయిత ఎక్కుపెట్టిన ప్రశ్నలు, సూచించిన పరిస్కార మార్గాన్ని శ్లాఘించారు. అలాగే శ్రీదేవీ కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతులు కరుమారి దాసు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, ఆకుల శ్రీనివాస్, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పుస్తక రచయిత యేమినేని వెంకట రమణ తన స్పందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్షించారు.

# భారతదేశ గుర్తింపు పింగళి జాతీయ జెండా

**...... కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు.**
**ఘనంగా పింగళి వెంకయ్య147 వ జయంతి**

**మచిలీపట్నం ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని పదవ డివిజన్ సుకర్ల బాద్ లో ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న పింగళి వెంకయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 147 వ జయంతినీ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య మహాత్మా గాంధీకి అత్యంత సన్నిహితుడని అని అన్నారు. జాతీయ జెండా లో కాషాయం త్యాగానికి, ధైర్యానికి, తెలుపు రంగు స్వచ్ఛత శాంతికి, పచ్చ రంగు వ్యవసాయం సాఫల్యం శ్రేయస్సుకు ప్రతీక అన్నారుఈ కార్యక్రమంలో మచిలీపట్నం డి.ఎస్.పి చప్పిడి రాజా, ఆర్ పేట సీఐ ఏసుబాబు, చిలకలపూడి సిఐ నబి, కృష్ణా జిల్లా స్పెషల్



బ్రాంచ్ సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రత నియమాలు పాటించాలి

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 02(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో శనివారం నాడు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే ఏ విధంగా స్పందించాలో అనే అంశంపై విద్యార్థులకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఎలా స్పందించాలి, సమయస్ఫూర్తితో ఏ విధంగా వ్యవహరించాలో విద్యార్థిని విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా కంచికచర్ల ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ శివారెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలను ఉపయోగించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయాలన్నారు. దగ్గరలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని, గాయపడ్డ వారిని వెంటనే ప్రథమ చికిత్స చేసి దూరంగా తీసుకువెళ్లాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ కృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టినేని కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం ::బి" మంత్రి కొలుసు పార్ధసారధిలి



**ఆగిరిపల్లి,ఆగస్టు02( వార్తా ప్రభ)**ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సి. ఎచ్. హనుమంతరావుఇటీవల మరణించడం తెలుసుకొని రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి వారి కుటుంబ సభ్యులను కలిసి,పేరు, పేరున పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఓదార్చిన మంత్రి. చిట్టినేని శివరామకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అదుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీకి, ఎన్నో సేవలు చేస్తున్న కుటుంబం అన్నారు. అలాంటి కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా ఆదుకుంటుందని మంత్రి అన్నారు. శివరామకృష్ణ కు అండ దండగా ఉంటూ నా వంతు సహాయ,సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు, మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నక్కన బో యిన వేణు, మండల సీనియర్ నాయకులు మదుపల్లి గోపాల్, మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితర పెద్దలు,పాల్గొన్నారు.

## శ్యామ్ ఇనిస్టిట్యూట్ లక్ష రూపాయల విరాళం



**కాకినాడ ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడలో జరుగుతున్న 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు,ఆర్మీ నియామక ర్యాలీ నిర్వహణకు కాకినాడలో ఉన్న ప్రముఖ పోటీ పరీక్షల శిక్షణ సంస్థ శ్యామ్ ఇనిస్టిట్యూట్ రూ.1లక్ష విరాళం అందజేశారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో శ్యామ్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు జి.శ్యామ్, డైరెక్టర్ శైలజా శ్యామ్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు రూ.1లక్ష చెక్కును అందజేశారు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్-2025 ఫలితాలు స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు 6014 పోలీసు ఉద్యోగులు గాని 4005 పైగా పోలీసు ఉద్యోగాలు శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు విజయం సాధించడం పట్ల శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ .మల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ భావాల "రమణీయం" పుస్తకావిష్కరణ.





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమకాలీన సమస్యలపై సీనియర్ పాత్రికేయులు యేమినేని వెంకట రమణ రచించిన "రమణీయం" పుస్తకావిష్కరణ శనివారం కొత్తపేట, కే బీ ఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ప్రముఖ రచయిత జనసేన పార్టీ చీఫ్ విప్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కరుమారి దాసు తొలి ప్రతిని స్వీకరించి రచయిత రమణకు ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , ఆకుల శ్రీనివాస్,ఎస్ కే పీ వీ వీ హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు, కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్, కే బీ ఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు చెవుల ఆంజనేయులు, చింతలపూడి సత్యనారాయణ, గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్ సూర్యారావు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఎస్ కే పీ వీ వీ హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణ మాట్లాడుతూ యేమినేని వెంకట రమణ విద్యార్థి దశ నుంచి సామాజిక, రాజకీయ విషయాలపై సమగ్ర విశ్లేషణ చేశారన్నారు . బాధ్యతాయుతమైన జర్నలిస్టుగా, రచయితగా సమాజాన్ని ప్రభావితం చేసే అనేక ఆసక్తికరమైన విషయాలను పాఠకులతో పంచుకున్నారని తెలిపారు. అనేక సమగ్రమైన విషయాల సమాహారం, అభ్యుదయ భావాల "రమణీయం" పుస్తకం రచించడం సంతోషకరమన్నారు, తమ కళాశాల వేదికగా యేమినేని "రమణీయం" పుస్తకావిష్కరణ జరగటం గర్వకారణమన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన రమణ మరెన్నో పుస్తకాలను రచించాలని , ఆయురారోగ్యాలతో ఉండాలని డాక్టర్ నారాయణరావు అన్నారు. తన చుట్టూ ఎన్నో సంక్షోభాలు ఉన్న , సవాళ్లు ఎదురైనా జర్నలిస్టు మిత్రుల సహకారంతో, అనేకమంది ప్రోద్బలంతో పుస్తకాన్ని పూర్తి చేశానని రమణ తెలిపారు. "రమణీయం" పుస్తకావిష్కరణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పాటు నిచ్చిన ప్రతి ఒక్కరికి రచయిత యేమినేని వెంకట రమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు అందరి సహకారంతో మరిన్ని రచనలు చేయడానికి ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు..

## కెయూ లో పింగళి జయంతి వేడుకలు



**మచిలీపట్నం ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకల ను కృష్ణా విశ్వవిద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. శనివారం విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం వద్ద పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు నిచ్చే జాతీయ పతకం రూపశిల్పి పింగళి వెంకయ్య కృష్ణా జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ మచిలీపట్నం ప్రాంతం నుండి భోగరాజు పట్టాభి సీతారామయ్యా, కోపల్లె హనుమంతరావు, పింగళి వెంకయ్య లాంటి ప్రముఖులు స్వతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గోపి, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న ఉద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించిన కృష్ణా జిల్లా ఎస్పీఆర్ గంగాధర్ రావు.



**మచిలీపట్నం ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చిన్న ఉద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు. హోంగార్డులుగా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు అప్లై చేసుకున్న కొంతమంది హోంగార్డ్ ఉద్యోగులు పోలీస్ కానిస్టేబుల్ గా అర్హత సాధించారు. దీనికి కృష్ణాజిల్లా ఎస్పీ ఎంతో కృషి చేశారని పలువురు హోంగార్డులు హర్షం వ్యక్తం చేశారు. హోంగార్డులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాంపిటీషన్ ఎగ్జామ్స్ కు ఎంపికవ్వాలని కృత నిశ్చయంతో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తన కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఎస్పీ ఏర్పాటు చేసిన లైబ్రరీలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యి నేడు కృష్ణాజిల్లా హోంగార్డులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన పలువురు హోంగార్డులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం..!

**పండుగ వాతావరణంలో అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



**అమరావతి ఆగష్టు 2 :**(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించడంతో రైతుల కాళ్లలో ఆనందం, ఉత్సవాలు పండుగ వాతావరణం నెలకొందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో 47 లక్షల మంది రైతుల ఖాతాలోకి 3.56 కోట్ల రూపాయలు ప్రభుత్వం జమ చేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు కేంద్ర ప్రభుత్వం 2 వేలు కలిపి 7 వేలు డైరెక్టుగా రైతుల ఖాతాల్లోకి జమ అయ్యాయని ఆయన తెలిపారు. కేంద్రం ఇచ్చే 6వేలు రూపాయలు కలుపుకొని ఏడాదికి 20 వేలు మూడు విడతల్లో రైతులకు ఇస్తామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ క్రింద ఒక్కొక్క రైతుకు 7 వేలు రూపాయలు ఖాతాలో చెల్లించామని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 46లక్షల 85,838 మంది రైతులకు లబ్ధి చేకూర్తుందని దీనికోసం ఇప్పటికే 342.92 కోట్లు రూపాయలు విడుదల చేసినట్టు ఆయన చెప్పారు. ఎవరికైనా ఇంకా సందేహాలు ఉంటే వెంటనే 155251 నెంబర్ కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జెండాలో కూడా నాగలి గుర్తు ఉందని, టీడీపీ ఏజెండా రైతు సంక్షేమమే ధ్యేయంగా ఉందని అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని ఆయన తెలిపారు. రైతులకు 90% సబ్సిడీతో డ్రిప్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 12,500 రూపాయలు ఇస్తామని కేవలం 7500 రూపాయల మాత్రమే ఇచ్చిందని, రైతు పతకాలు రద్దు చేసిందని భూసార పరీక్షలు రద్దు చేసిందని ఆయన తెలిపారు. ధాన్యం డబ్బులు కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని కానీ టీడీపీ ప్రభుత్వం వచ్చాక రైతులు వద్ద నుంచి 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని తల్లికి వందనం కింద కుటుంబంలో పిల్లల ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున తమ ప్రభుత్వం తల్లుల ఖాతాలో డబ్బులు వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెలలో సూపర్ సిక్స్ లో రెండు హామీలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 18 ఏళ్ల తర్వాత జులై నెలలోనే ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయని ఆయన తెలిపారు. శ్రీశైలం జలాశయం ఈనెలలోనే రెండుసార్లు నిండిందని ప్రాజెక్టులన్ని నిండుకుండల్లాను తలపిస్తున్నాయని ఆయన తెలిపారు. హంద్రీనీవాకు కూడా మొదటి దశలో భాగంగా మాల్యాల ఎత్తిపోతల నుండి నీటిని విడుదల చేశామని రెండవ దశ ఈ నెల 30 తారీఖున విడుదల చేస్తామని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నామని 2026 చివరికి వెనుగొండ 2030 నాటికి పోలవరం ప్రాజెక్టు చేస్తామని ఆయన తెలిపారు. ఎరువులు విత్తనాలు కొరత లేకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు వర్షపాతం లోటు ఉన్న ప్రాంతాలకు ఏమి చేయాలో కూడా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ లో గత ప్రభుత్వంలో 4వ స్థానంలోకి పడిపోయిన మళ్లీ దేశంలోనే ఏపీని మొదటి స్థానంలో తమ ప్రభుత్వం నిలబెట్టామని ఆయన తెలిపారు. రాష్ట్రములో కోటి ఎకరాలు ఉద్యాన సాగు లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఎకరానికి సూక్ష్మ సేద్యం అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రాతినతిస్తూ వారి జీవితాలను ఆర్థికంగా బొలోపితం చేసే దిశగా 3.86 కోట్ల రూపాయలు పంట రుణాలుగా మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. తోతాపురి మామిడి పంటకు మద్దతు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కేంద్రాన్ని ఒప్పించి క్వింటా మామిడికి మార్కెట్ ఇంటర్వెల్ సీన్ ధర 1.490 రూపాయలు ప్రకటించి రైతులను ఆదుకున్నమన్నారు. కోకో రైతులకు కిలోకు 500 రూపాయలు దక్కేలా వ్యాపారులు 450రూ. ప్రభుత్వం 50 రూ. చొప్పున చెల్లించామని ఆయన తెలిపారు. కొబ్బరి పొగాకు పంటలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీమా పథకాన్ని కల్పించామన్నారు. టమాట ధర పతనమైన సమయంలో అనంతపురం నుండి ప్రభుత్వమే నేరుగా మంచి ధరకు కొనుగోలు చేసి సుమారుగా కిలో 8రూ. కు అన్ని రైతుబజార్లకు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 37 కేంద్రాల్లో 44వేల మంది రైతుల నుంచి 20 లక్షల టన్నులు ఏడాదికి 1500 కోట్లు పత్తిని కొనుగోలు చేశామన్నారు. మిర్చి ధరతో రైతులు ఇబ్బందులు పడుతున్నప్పుడు క్వింటాల్ 11.781.25 ఇచ్చి మిర్చి రైతులను ఆదుకున్నామన్నారు. రాష్ట్ర నుంచి ఏటా సుమారుగా 40వేల కోట్లకు పైగా వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతువుతున్నాయని పాతర్లరమేష్ తెలిపారు.

## అమోదా గ్రూప్ విద్యార్థినికి గోల్డ్ మెడల్



**జగ్గయ్యపేట ఆగష్టు 2 (వార్తప్రభ)**అమోదా గ్రూపు యాజమాన్యం ఉప్పుతూళ్ళ కొండలరావు - అమోదా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ ఆశీస్సులతో, చింతాబత్తిని వసంత బ్లెస్సీ, చింతాబత్తిని శేఖర్ (అమోదా స్పాంజ్ ఐరన్ డి.జి.ఎం) కుమార్తె. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అడుగడుగున అవరోదాలు ఎదురైన ఆగిపోకుండ ఒక అడుగు ముందుకు వెళ్తేనే విజయమనే గమ్యమం చేరగలనని కష్టించి, కృషిచేసి జగ్గయ్యపేట సిటి సెంటర్ స్కూల్ లో పదవ తరగతిలో 100 కు 100 మార్కులు సాధించి, ఇంటర్ వాగ్దేవి మహిళ కాలేజీలో టౌన్ ఫస్ట్ వచ్చి, గుంటూరు లోని విజ్ఞాన్ యూనివర్సిటీ లో బిఎస్సీ లో గోల్డ్ మెడల్ సాధించి ఆగస్టు 2వ తేదిన ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడంతో అమోదా గ్రూప్ యాజమాన్యం మరియు అమోదా కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేసారు.

## ఇంద్రకీలాద్రి పై కనకదుర్గమ్మ ని దర్శచుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 2 (వార్తప్రభ)**విజయవాడ ఇంద్రకీలాద్రి పర్వతంపై అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన శ్రీ కనకదుర్గమ్మ తల్లిని ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దర్శించుకున్నారు.శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన ఎమ్మెల్యే , ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, సమాజంలో సౌభ్రాత్రుత్వం నెలకొనాలని ప్రార్థించారు.

## అన్నదాత సుఖీభవపై అవగాహన కార్యక్రమాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతు ఖాతాలో మొదటి విడత రూ.7 వేలు జమ అవుతాయని, ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందుతుందని తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని ఈలప్రోలు, మూలపాడు, కేతనకొండ గ్రామాల్లో శనివారం అన్నదాత సుఖీభవ పథకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థికంగా మరింత భరోసా లభించనుందన్నారు. కౌలు రైతులకు కార్డుల జారీ పూర్తయ్యాక రెండు విడతల నిధులను కలిపి ఒకేసారి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తారని చెప్పారు. కార్యక్రమాల్లో సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పిల్లలకు అవసరమైన వైద్య సేవలు అందించాలి

**- ఆర్ బిఎస్ కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** పిల్లలకు అవసరమైన వైద్య సేవలు, పోషకాహార మద్దతు, ఇతర అవసరమైన సహాయాన్ని అందించాలని ఆర్ బీఎస్ కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి సూచించారు. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పీలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లాస్థాయి ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్ మెంట్ శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విలువైన శిక్షణ సమాజంలో బాల్య అభివృద్ధికి, మద్దతు ఇచ్చే ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, అభివృద్ధి ఆలస్యం వంటి వాటిని గుర్తించి, చికిత్స అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, సమగ్ర సంరక్షణను అందించడం, వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలో సహాయపడాలని కోరారు. పిల్లల ఆరోగ్య పరీక్షలు, ముందస్తు జోక్యం, అవసరమైన వారికి చికిత్స అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో శిశు వైద్యుడు డాక్టర్ రవి, ఇబ్రహీంపట్నం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్హీన్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు రాఖీలు పంపిన క్రాంతి విద్యార్థినులు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని కొండపల్లి క్రాంతి హై స్కూల్ విద్యార్థినుల స్వహస్తాలతో తయారు చేసిన రాఖీలను దేశ సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనికులకు శనివారం పంపించారు. దేశ ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని గడపడం కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ నిరంతరం పహారా కాస్తున్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వారికి రాఖీలను స్థానిక పోస్టాఫీస్ లో కొరియర్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి.మురళీమోహన్ మాట్లాడుతూ సైనికులకు రాఖీలు పంపడం వారి సేవ, త్యాగాలకు కృతజ్ఞత, మద్దతు వ్యక్తపరిచే మార్గమన్నారు. రక్షాబంధన్ వంటి పండుగల సమయంలో కుటుంబాలకు దూరంగా ఉన్న సైనికులకు ఒక అనుబంధ భావాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారిలో దేశభక్తి పెరగడమే కాకుండా భారత రక్షణ వ్యవస్థ పై ఒక అవగాహన కలుగుతుందన్నారు. ఎంతో సృజనాత్మకతతో రాఖీలను తయారు చేసిన విద్యార్థినులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు.

## ఆగస్టు 7వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 02 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న విద్యుత్ కాంటాక్ట్ కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కొండపల్లి 220/132 కెవి సబ్ స్టేషన్ నందు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) సిపిడిసిఎల్ కమిటీ అధ్యక్షులు పి అనిల్ కుమార్ గారు రాష్ట్ర ట్రెజరర్ ఎస్ విజయ రావు గారి ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు విజయరావు మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీ చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిపిడిసిఎల్ కమిటీ అధ్యక్షులు పి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అందరిని తెలంగాణ తరహాలో మధ్యలో ఉన్న దళారులను తొలగించి కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని మరియు రెగ్యులర్ చేయాలని కార్మికులందరికీ కోటి రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని పనిచేస్తున్న సంవత్సరాలు పరిగణలోకి తీసుకొని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికుల్లో జీతాలు వ్యత్యాసాలు తొలగించి కార్మికులందరికీ ఒకే వేతనం అమలు చేయాలని సిబిడి గ్యాంగ్ కి రిస్క్ అలవెన్సు ఇవ్వాలని హమాలీలకు బిల్ కలెక్టర్లకు ఎస్పీఎం కార్మికులకు పీస్ రేటు రద్దుచేసి వేతనంతో కూడిన జీతాలు ఇవ్వాలని అనేకసార్లు యాజమాన్యం దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లిన సమస్య పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమం చేపట్టా లని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్మికుడు ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి కిషోర్, పి.ప్రభాకర్, కె.యేసు, సిహెచ్ తిరుపతిరావు, టీ మల్లికార్జున్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మండల ఐ.టి.డి.పి. అధ్యక్షుడిగా కాట్ర రమేష్



**ఆగిరిపల్లి, ఆగస్టు 02 ( వార్తా ప్రభ)** :ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండల ఐటీడీపీ అధ్యక్షుడు గా కాట్ర రమేష్ యాదవ్ ఎన్నిక అయ్యారు. తన మీద నమ్మక ఉంచి ఈ పదవి బాధ్యతలు పెట్టినందుకు నారా చంద్రబాబు నాయుడుకి మంత్రివర్యులు కొలుసు పార్ధ సారథికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కన బోయిన వేణుకి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని, నాయకులను కార్యకర్తలను అభిమానులను కలుపుకొని పోతానని, ఈ సందర్భంగా తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు అభినందనలు రమేష్ యాదవ్ కు తెలియజేశారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం.

**సూపర్ సిక్స్ లో మరొక హామీ నెరవేర్చిన చంద్రన్న**



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 2( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సొమ్మును మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 2000 మొత్తం 7000 రూపాయలు శుక్రవారం రైతుల ఎకౌంట్లో నగదు వేయటం ప్రారంభించినారు. అందుకు కృతజ్ఞతగా రైతులు పొలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వరి నారు తో దండ వేసి, పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ, బీసీ నాయకులు దేవరశెట్టి రాంబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్, మహమ్మద్, అజాద్ కంభం చిరంజీవి, షేక్ సుభాని, చింతల రామకోటి, వేగినేటి మురళి, కనపర్తి వెంకటేశ్వర్లు, ఘని, దామాల రవి తదితరులు పాల్గొన్నారు

## ఉదయ భాను కీ శుభాకాంక్షలు తెలిపిన "జనసేన" వినయ్



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 2( వార్త ప్రభ)** జగ్గయ్యపేట లో జనసేన పార్టీ ఎన్ టీ ఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలో పాల్గొని పెనుగంచిప్రోలు జనసేన పార్టీ నాయకుడు దుడ్ల వినయ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం-సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట ఆగష్టు 2 (వార్తప్రభ)** పట్టణం, జాతీయ పతకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా సామినేని ఉదయభాను స్వగృహం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన శ్రీ పింగళి వెంకయ్య జాతి గౌరవానికి ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని రూపొందించడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. 1918 నుంచి 1921 వరకు జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో పింగళి వెంకయ్య జెండా ప్రస్తావన తీసుకొచ్చారని. ఎట్టకేలకు మహాత్మా గాంధీ ఆశయాలు, ఆకాంక్షలకు అందిపుచ్చుకొని వెంకయ్య రూపొందించిన జెండా మన జాతీయ పతాకమైందని వివరించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య కి జయంతి సందర్భంగా దేశమంతా ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంధం నారాయణ ని పరామర్శించిన వైసీపీ నాయకులు

**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 2(వార్తాప్రభ)**అనేకసార్లు బాపులపాడు పంచాయతీ వార్డ్ నెంబర్ గా ప్రజల సేవలో ఉండే గంధం నారాయణ సతీమణి గంధం దుర్గ మణి స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు గంధం నారాయణ ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల అధ్యక్షులు నక్క గాంధీ, బాపులపాడు మండల ఎంపీపీ ఎర్రగుళ్ల నగేష్, బీసీ నాయకులు చెన్నుబోయిన శివయ్య, బాపులపాడు కోఆప్షన్ సభ్యుడు షేక్ తనీషా, వైసిపి సీనియర్ నాయకులు తోముంద్రు థామస్, యువజన నాయకులు కోమర్తి సాయిరాం, వెంకటేశ్వరరావు తదితరులు దుర్గామణి భౌతికకాయానికి పూలదండలువేసినివాళులర్పించారు.



# 100వ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న 'మండలి' వారి జీవితంలోని అపూర్వ ఘట్టాలు




32 ఏళ్ల వయస్సులో మచిలీపట్నం లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా విజయం సాధించిన, 1972లో అవనిగడ్డ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృష్టించిన, 1972 నాటి పి.వి. నరసింహారావు మంత్రివర్గంలో కోరిమరీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన, 1974 నాటి జలగం వెంగళరావు మంత్రివర్గంలో విద్యాశాఖను చేపట్టి, ఉప్పెన సమయంలో ప్రజలకు సరయిన మేలు జరగటం లేదన్న మనస్థాపంతో మంత్రి పదవికి రాజీనామా పత్రం రాసి, రాష్ట్ర ముఖ్యమంత్రిని, దేశ ప్రధానిని, భారత రాష్ట్రపతిని దివిసీమకు రప్పించుకోగలిగిన ధీశాలి మండలి వేంకట కృష్ణారావు. అంతటి ధీశాలి 100వ జన్మదినోత్సవ వేడుకలు అవనిగడ్డలో ఆగస్టు 4న ప్రారంభమవుతున్నాయి. ఆ రోజు సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలోని సభకు హాజరవుతారు. ఏడాది పాటు రాష్ట్ర వ్యాపితంగా ఆ వేడుకలు నిర్వహించబడతాయి. 1926 ఆగస్టు 4న వేంకట కృష్ణారావు తాతగారైన దుట్టా రామయ్య గారింట, కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా పల్లెవాడలో జన్మించారు. 1939లో ప్రాథమిక విద్య అక్కడే ప్రారంభించి, కొద్దిరోజుల తర్వాత తల్లి మహంకాళమ్మ, తండ్రి వెంకట్రామయ్యల నివాసమైన దివిసీమలోని భావదేవరపల్లికి మార్చారు. రెండేళ్ళ తర్వాత 1941లో గాంధీజీ ప్రారంభించిన సత్యాగ్రహంపై మక్కువ పెంచుకుని, రాజకీయాల్లోకి ప్రవేశించారు. ప్రాథమికోన్నత విద్యకు అవనిగడ్డకు చేరి 1942లో అవనిగడ్డ జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1946లో ఆచార్య ఎన్.జి. రంగాగారి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు పౌరసభ్య పాఠశాల నడిపి, ప్రజల మన్ననలందుకున్నారు. 1946లోనే మచిలీపట్నం, హిందూ కళాశాలలో చదువు ప్రారంభించారు. ఆ ఏడాదే డిటెన్షన్ వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించి 20 ఏళ్ళ వయస్సులోనే పోలీసులచే లాఠీ దెబ్బలు తిన్నారు. 1948లో ఢిల్లీలో జరిగిన ఆసియా విద్యార్థి మహాసభలో మద్రాసు రాష్ట్ర ప్రతినిధిగా (అప్పటికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడలేదు) పాల్గొన్నారు. 1948–52ల మధ్య కాలంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కృష్ణాజిల్లాలో స్వాతంత్ర్య నిధిని వసూలు చేసి రాయలసీమ జిల్లా యువజన కాంగ్రెసు శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి, అప్పటి కాంగ్రెసు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిని రప్పించగలిగారు. 1952లోనే జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగా నియమితులయ్యారు. 1952 మే 19న భోగాది వెంకట్రామయ్య, వెంకట సుబ్బమ్మల గారి పుత్రిక ప్రభావతీదేవితో వివాహం జరిగింది. 1954లో రాష్ట్ర రైతాంగ విద్యాలయాన్ని మచిలీపట్నంలో 15 రోజులు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు డా? బెజవాడ గోపాలరెడ్డిని రప్పించారు. 'నవీనాంధ్ర' అనే జాతీయ పక్షపత్రికను ప్రారంభించారు. 1956లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. 1957లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. మచిలీపట్నం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా విజయం సాధించారు. 1972లో అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గానికి ఘనచరిత్ర సృష్టించారు. కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికై అసెంబ్లీలో కాలుమోపారు. సాంఘిక సంక్షేమ శాఖను కోరి మరీ తీసుకుని వారి అభివృద్ధికి అపారకృషి సల్పారు. వారి హయాంలోనే రాష్ట్ర పరిధిలోని హరిజనులకు 55 వేల ఇళ్లు కట్టించుకోవడానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేయించారు. 17 లక్షల మంది వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసే పథకం రూపొందించారు. తనకున్న ఏడున్నర ఎకరాల మాగాణి భూమిలో 5 ఎకరాలు పేదలకు పంచి ఇచ్చి భూదానోద్యమ నాయకునిగా ప్రశంసలనందుకున్నారు. కారణాంతరాల వల్ల పి.వి. మంత్రివర్గం రద్దయి, రాష్ట్రపాలన విధించబడింది. 1974 జనవరి 12న జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా నియమితులు కాగా, ఆయన మంత్రివర్గంలో వేంకట కృష్ణారావు విద్యాశాఖను చేపట్టారు. మరుసటి రోజునుంచే అధికారిక పర్యటనను బస్సు ప్రయాణంతో ప్రారంభించి చరిత్ర సృష్టించారు. 1974 ఉగాది పండుగ పర్వదినాన తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టారు. 1975 ఉగాది తెలుగువారందరికీ పండుగ లాంటి మహోన్నత కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహించి, ప్రపంచం నాలుగు మూలలా వున్న తెలుగువారిని రప్పించగలిగారు. అక్కడితో ఆగకుండా 1975 సెప్టెంబర్ 8న అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చేత అంతర్జాతీయ తెలుగు సంస్థను ప్రారంభింపజేశారు. సెప్టెంబరు 13న 'తరతరాల తెలుగుజాతి' సాంస్కృతిక సంగ్రహాలయమునకు రాష్ట్రపతి చేతనే శంకుస్థాపన చేయించి తెలుగు భాషాభిమానిగా చరిత్ర సృష్టించారు పల్లెటూరులో జన్మించిన మండలి వేంకట కృష్ణారావు. ఆయన విద్యామంత్రిగా కొనసాగిన సమయంలో విద్యాలయాలు పెంచటం జరిగింది. 12 కళాశాలలు, 70 జూనియర్ కళాశాలలు ప్రారంభించి రాష్ట్రంలోని కళాశాలల సంఖ్య 531కి చేర్చారు. 1977 నవంబరులో ఉప్పెన వచ్చి దివిసీమను అతలాకుతలం చేసింది. వేలమంది చనిపోవడం, కనిపించకుండా పోవటం జరిగాయి. కోట్ల ఆస్తి ప్రజలు నష్టపోయారు. ప్రజలకు సహకారం అందించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే తపనతో మంత్రి పదవికి రాజీనామా లేఖ రాసి, భావదేవరపల్లిలోని తన ఇష్టదైవం ఆలయంలో వుంచారు. ఈ విషయం ముఖ్యమంత్రి వెంగళరావుకు తెలియటం, ఆయన హుటాహుటిన దివిసీమకు రావటం, మంత్రిని ఓదార్చి, అధికారులకు ఆదేశాలివ్వడం, తుఫాను వల్ల పాడైపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయించడం జరిగింది. భారత రాష్ట్రపతి డా? నీలం సంజీవరెడ్డి, ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ లాంటి ప్రముఖులు దివిసీమకు వచ్చి, మండలి వేంకట కృష్ణారావు చేపడుతున్న కార్యక్రమాలను తిలకించి ప్రశంసల వర్షం కురిపించారు. 1997 సెప్టెంబరు 27న మండలి వేంకట కృష్ణారావు పరలోకంలోకి వేంచేశారు. వారి 100వ జయంతిని నిర్వహించడానికి రాష్ట్ర వ్యాపితంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**దాసరి ఆళ్వారస్వామి**
అనుభవ పాత్రికేయులు
చరవాణి 93938 18199

# ఉచిత వైద్య,శిబిరాలకు విశేష స్పందన.

## 2000 వేల మందికి పైగా అన్నదాన స్వీకరణ



**జగ్గయ్యపేట ఆగష్టు 2 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలోని వారి స్వగృహం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీతో పట్టణంలోని ఉక్కు కళావేదిక వద్దకు చేసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన విజయవాడ బెస్ట్ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య,రక్త శిబిరాన్ని అలాగే పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి శిబిరాలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉక్కుకలా వేదిక నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి వందలాదిగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రక్తాన్ని దానం చేసారు. వారికి ప్రోత్సాహకంగా ప్రశంసా పత్రాలు మరియు జనసేన పార్టీ గ్లాస్ గుర్తును ఉదయభాను వారికి అందజేశారు. అలాగే నియోజకవర్గం నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఉచిత పరీక్షలు చేయించుకొని మందులను ఉదయభాను పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ అన్నదానానికి రెండువేల మందికి పైగా తరలివచ్చి అన్నదానాన్ని స్వీకరించారు.

# మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదల!




**ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ కీ అధికారులు విడుదల చేశారు. ఈ మేరకు డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి, అధికారికంగా వెల్లడించారు. అభ్యర్థులు https://apdsc.apcfss.in వెబ్‌సైట్‌కి వెళ్లి తమ హాల్ టికెట్ నంబర్‌తో లాగిన్ అయ్యి కీని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రిలిమినరీ కీ విడుదలైన తర్వాత, అభ్యర్థుల నుండి వచ్చిన అభ్యంతరాలను అధికారులు పరిశీలించి, విషయ నిపుణుల బృందం ఈ అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి తుది కీ “ రూపొందించినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ తెలిపారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుదల కాగా, మొత్తం 16,347 పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 3,36,307 మంది దరఖాస్తు చేసుకోగా, 92.90% మంది పరీక్షలకు హాజరయ్యారు. జూన్ 6 నుంచి జూలై 2 వరకు 23 రోజులు పాటు రెండు సెషన్లలో పరీక్షలు జరిగాయి.

# అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ -5 ప్రారంభం

## జగ్గయ్యపేటలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం



**జగ్గయ్యపేట ఆగష్టు 2 (వార్తప్రభ)**రైతు కళ్లలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యంఅన్న ఆత్మవాక్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రారంభించిన అన్నదాత సుఖీభవ %–% పీఎం కిసాన్ – 5 పథకం జగ్గయ్యపేటలో ఘనంగా ప్రారంభమైంది. అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం. శాసనసభ్యులు రామ్ రాజగోపాల్ తాతయ్య మరియు ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులకు రూ. 20,000/– ఆర్థిక మద్దతు అందించబడుతుంది, ఇందులో కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 6,000/– (పీఎం – కిసాన్)రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 14,000/– మంజూరవుతుంది. ఈ మొత్తం రెండు దశల్లో మంజూరవుతుంది ు మొదటి విడతగా రూ. 5,000/–, రెండవ విడతగా రూ. 2,000/– రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయబడతాయి. జగ్గయ్యపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ. 17కోట్ల 4 లక్షలతో నేరుగా జమ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్ర,ముల్లంగి రామకృష్ణారెడి,కట్ట నరసింహారావు,కొటారూ సత్యనారాయణ ప్రసాద్,కానూరు కిషోర్,ధూళిపాల లక్ష్మణరావు,యానాల గోపీచంద్, కన్నెబోయిన రామలక్ష్మి,అమ్మనబోయిన రాణి, గింజపల్లి రమేష్,జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి,గాలం కృష్ణ,మన్నే నారాయణ రావు,గింజుపల్లి వెంకట్రావు. బీజేపీ నాయకులు: యాం పొంగు రాజా, నల్లబోతు శివ, పగిడిపర్తి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులకు పథకం వివరాలు తెలిపే పత్రికలు పంపిణీ చేయబడినప్పటికీ, అర్హులైన రైతులకు మద్దతు సొమ్ము ప్రారంభంగా అందజేయడం జరిగింది. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలు

*జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం.*



**విజయవాడ, ఆగష్టు 2 (వార్తప్రభ)** పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌లో భాగంగా జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించామని, వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం. రాజకీయ పార్టీలను కోరారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘము ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 (ఎస్ఐఆర్ 2026) ముందస్తు సన్నాహకములలో భాగంగా నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో జూలై 20వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను అందజేశామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 ఓటర్లకు మించి ఉన్న యెడల సంబంధిత పోలింగ్ కేంద్రాన్ని హేతుబద్ధీకరించి కొత్తగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేయాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం జిల్లా లో ఉన్న 1792 పోలింగ్ కేంద్రాలలో 295 పోలింగ్ కేంద్రాలలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నారన్నారు. మించి ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రంలో విలీనము చేసి కొత్తగా మరో 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన 129 పోలింగ్ కేంద్రాలతో జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రముల సంఖ్య 1921 చేరిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 17,07,589 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో సగటు ఓటర్లు 889 గా నమోద్కై ఉన్నారని తెలిపారు. జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్న యెడల ఈనెల 4వ తేదీ లోగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడంతో పాటు పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఈనెల 5 వ తేదీన ప్రచురించడం జరుగుతుందని డిఆర్వో లక్ష్మీనరసింహం తెలిపారు

# 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే విడుదల చేయాలి... వై.వి.బి రాజేంద్రప్రసాద్.




**అనంతపురం, ఆగష్టు 2 (వార్తప్రభ)** అనంతపూర్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ సర్పంచుల సంఘం మరియు పంచాయతీరాజ్ చాంబర్ జిల్లా మరియు రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి అనంతపూర్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకోకుండా రెండు విడతలు విడుదల చేసి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ 2024– 25 వ సంవత్సరానికి సంబంధించి రెండో విడత కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పంపిన 15వ ఆర్థిక సంఘం నిధులు 1120 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్పంచుల ఖాతాలో జమ చేయాలని రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. పంచాయతి రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సర్పంచులు, ఎంపీటీసీలు ,జడ్పిటిసిల నిధులు, విధులు అధికారుల కొరకు రాజేంద్రప్రసాద్ గారి నాయకత్వంలో రాజకీయాలకతీతంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, ఉమ్మడి అనంతపురం జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వేలూరు రంగయ్య, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, మీనాక్షి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మధుర బంధం స్నేహ బంధం




సృష్టిలో ఒకరికి మరొకరి సహాయ సహకారాలు అవసరమవుతాయి. స్వార్థం ఆలోచించకుండా సహాయం అందించే సుగుణం 'స్నేహబంధం'ది మాత్రమే. కుల,మత,జాతి లింగ,వయోభేదం మొదలైన హద్దులేమీ లేకుండా ఏ ఇద్దరి మధ్యనో కలిగే సుమధుర మనోహర స్పందన స్నేహం. స్నేహం అనేది ఓ అనిర్వచనీయ మైన భావన. ఇది అనేక భావనల దొంతర. ఈ భావాలను,భావనలను ఎవరూ బలవంతాన ఆపాదించినూ లేరు,తొలగించనూ లేరు. స్నేహం జీవితాంతం ఓ అన్ లిమిటెడ్ ప్లాన్ వంటిది. పొరపొచ్చాలు లేకుండా కొనసాగినంత కాలమూ... దినదిన ప్రవర్ధమానమవుతుంది. కుటుంబ సభ్యులతో తల్లిదండ్రులతో చర్చింప లేని,పంచుకోలేని భావాలను,కొన్ని భావనలను స్నేహితులతో మాత్రమే చర్చించి,పంచుకో కలుగుతారు. స్వచ్ఛమైన స్నేహం కి మలినం అంటుకోకుండా చూసుకోవలసిన బాధ్యత స్నేహితులదే. స్నేహితుల మధ్య ఈర్ష్యాద్వేషాలు అనుమానాలు ఉంటే అది స్నేహం అవ్వదు. స్నేహితుల మధ్య ఏమైనా రహస్యాలు ఉంటే వాటిని బహిర్గతం చేసుకోకూడదు. ఇతరులకు వాటిని చేరవేయకూడదు. స్నేహాన్ని కాపాడుకునే బాధ్యత స్నేహతులివురి మీదా ఉంటుంది. స్నేహితుల పట్ల నూరు శాతం నిజాయితీ కలిగి ప్రవర్తించాలి. స్నేహితులు మెప్పుకోసం తప్పుని సమర్థించడం చేయకూడదు. స్నేహితులలో దుష్ప్రవర్తన ఏమైనా ఉంటే... సత్ప్రవర్తనుడిగా మార్పు చేయగలిగిన వాడే నిజమైన స్నేహితుడు. **సృష్టి–స్నేహాలు:**–స్నేహం సృష్టి ధర్మం అన్నట్లుగా ప్రకృతి– పంచభూతాలు, ప్రకృతి–జీవజాలం, జలం–జలచరాలు,అరణ్యం– వన్యప్రాణులు,విశ్వం–ప్రకృతి, గ్రహాలు–ఉపగ్రహాల పరోపకారమైన స్నేహబంధం సృష్టిలో వెల్లువిరుస్తుంది. **మతగ్రంథాలలో విరిసిన స్నేహబంధం:**–మత గ్రంథాలలో కూడా స్నేహం–స్నహ బంధం గురించి చెపుతున్నాయి. శ్రీకృష్ణుడు స్నేహానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు గ్రంథాలలో కనిపిస్తుంది. శ్రీకృష్ణుడు–సుధాముడు శ్రీకృష్ణుడు–కుచేలుడు స్నేహం స్వచ్ఛమైనదిగా పేర్కొనడం జరిగింది."నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును దుర్దశలో అట్టివాడు సహోదరుడుగా నుండును"."మేలుని కోరి స్నేహితుడు గాయములు చేయును,పగవాడు లెక్కలేని ముద్దులు పెట్టును". అని బైబిలు చెపుతుంది.

**మానవ సమాజంలో స్నేహం:**–సృష్టిలో తెలివిగా ఆలోచించి,స్పందనలకు ప్రతిస్పందించే జ్ఞానం మానవులలోనే ఎక్కువ. నవీనకాలంలో కొందరు ఈ జ్ఞానాన్ని అనాలోచిత నిర్ణయాలతో, సంకుచిత భావజాలంతో,కుట్రలు కుతంత్రాలకు తలుపులు తెరిచి అశాంతికి బాటలు వేస్తున్నారు. తోటి వారిలో అశాంతిని కలుగజేస్తున్నారు. స్వచ్ఛమైన స్నేహం ద్వారా ఈ అశాంతికి కళ్ళెం వేయవచ్చు. మనిషికి మనిషికి మధ్య, దేశానికి దేశానికి మధ్య సుహృద్భావ స్నేహపూరిత వాతావరణం ఏర్పడితే... 'ప్రపంచ శాంతి సుమాలు'వికసిస్తాయి. నాటి దేశాధినేతలు నెహ్రూ కెనడీల మధ్య ఉన్న స్నేహబంధం వల్ల భారత్ అమెరికా దేశాలు అభివృద్ధికి బాటలు వేశాయి. స్వచ్ఛమైన స్నేహ భావం దేశాలన్నింటిలో ఉంటే... ప్రపంచం మొత్తం సుఖశాంతులతో తులతూగుతుంది. ప్రపంచశాంతి ఏర్పడుతుంది. కుటుంబంలో కుటుంబ సభ్యుల మధ్య ముఖ్యంగా భార్యాభర్తల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉంటేనే... వారి జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.

**ఫ్రెండ్‌షిప్ డే చరిత్ర:**– 1935వ సంవత్సరం ఆగష్టు మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో చనిపోయిన తన స్నేహితుడిని మర్చిపోలేని స్నేహితుడు ఆ తరువాతి రోజైన ఆదివారం రోజున ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం 1935నుండి ఆగష్టు నెలలో మొదటి ఆదివారం 'జాతీయ స్నేహితుల దినోత్సవం' గా ప్రకటించింది. తరువాత ఐక్య రాజ్య సమితి 2011 నుండి 'అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం'గా ప్రకటించడం జరిగింది.

**-కొల్లాబత్తుల సూర్య కుమార్**

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు శనివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం కొండపల్లి బీ కాలనీ సెంటర్ వద్ద వ్యతిరేక మార్గంలో వేగంగా దూసుకెళ్తున్న ట్రక్కు ఆటో, మరో నాలుగు చక్రాల వాహనాలను విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు నిలిపివేశారు. పోలీసులను చూసిన నలుగురు నిందితులు వాహనాలను వదిలేసి పరారయ్యారు. వెంబడించిన పోలీసులు నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. రెండు వాహనాల్లో నాలుగు టన్నుల రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**గన్నవరం: ఆగష్టు 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు రవాణ, రహదారుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శనివారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రికి బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఎయిర్పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం ఇతర ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడ అభివృద్ధి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● మంగళగిరి పర్యటనలో నితిన్ గడ్కరీను కలిసిన ఎమ్మెల్యే రాము..

● కీలక ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే..




**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకు చేసిన విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాము తెలిపారు. వేలాది కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శనివారం ఉదయం శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలను మంగళగిరి నుండి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వెనిగండ్ల రాము, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలోని ప్రధాన రహదారుల ఎండ్ టూ ఎండ్ అభివృద్ధికి మరియు గుడివాడ –కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినందుకు మంత్రి గడ్కరీకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రాము.. గుడివాడ బైపాస్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ తన ప్రతిపాదనలపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారన్నారు. అతి త్వరలో కేంద్ర నిధులతో ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయన్నారు. గుడివాడ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని, సీఆర్డీఏ సాంకేతిక అనుమతులతో రానున్న అతి కొద్ది రోజుల్లోనే 8 కోట్ల నిధులతో గుడివాడ పట్టణ వ్యాప్తంగా అనేక రహదారులు డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రానున్న రోజుల్లో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు.

# పింగళి కృష్ణాజిల్లా వాసి కావడం.. ఇక్కడ వారందరికీ గర్వకారణం

–కృష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ






**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మువ్వన్నెల జెండా రూపకర్త స్వతంత్ర సమరయోధులు తెలుగు వారు కృష్ణాజిల్లా వాసి కావడం ఇక్కడ వారందరికీ గర్వకారణం అని కృష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ ఛాంబర్ లో పింగళి వెంకయ్య చరిత్ర తెలియజేసే చిత్రపటాన్ని గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర్ రావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఇలాంటి మహనీయుని గురించి భావితరాలకు తెలిసే విధంగా చేపడుతున్న వెలుగు ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రేపల్లె వసంతరావు, జగ్గారావు, పి. హరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ ఆధ్వర్యంలో.. :** శనివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఘనముగా మన జాతీయ జెండా రూపకర్త అతి ఘనపాటి అయిన మన పింగళి వెంకయ్య చిత్రపటానికి నూలుదండ వేసి ఘనమైన నివాళులు గుడివాడ లోని నలంద స్కూల్ పక్కన గల ప్రైమరీ స్కూల్ నందు అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు, దండమూడి జయలక్ష్మి, గుడివాడ చైర్మన్ వేణుగోపాలరావు, కోశాధికారి అన్నపురెడ్డి గోపిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ, సంస్థ కోశాధికారి బి రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీ మోహన్ రావు కార్యవర్గ సభ్యులు సామి రామ్మోహన్రావు లక్ష్మయ్య, మోహన్ రావు, సభ్యులు దుడ్డు వెంకటేశ్వరరావు, బొగ్గవరపు తిరుపతయ్య, కోన రామారావు, నాగేశ్వర శర్మ, శైలజ తదితర సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు. అంతేకాకుండా వక్తలు జండా ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేశారు.

**మానవత, కలిదిండి శాఖ ఆధ్వర్యంలో.. :** జాతీయ పండుగల సందర్భంగా ఎగురవేసే మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు మానవత, కలిదిండి శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. తొలుత పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించిన మానవతా అధ్యక్షులు నూకల శ్యామలరావు గుప్తా మాట్లాడుతూ ఇటువంటి మహోన్నత వ్యక్తి ఆంధ్రుడు కావడం ఇది మన అదృష్టం అని తెలుగుజాతి కీర్తి పింగళి వెంకయ్య అని తెలిపారు. ఇటువంటి మహనీయుల గురించి నేటి అధ్యాపకులు మరియు సేవా సంస్థలు ద్వారా యువతకు తెలియజేయాలని అన్నారు. మహనుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం మంచి సంప్రదాయమని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మానవత చైర్మన్ పేటేటి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త కార్యదర్శి గోదావరి సత్యనారాయణ, డైరెక్టర్ మరుబోయిన రత్నారావు, మున్నా రాంబాబు, అంజి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు




**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** తల్లిపాల వారోత్సవాలులో భాగంగా 30వ వార్డు ధనియాలపేట – 1 సెంటర్ నందు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఐ.సి.పి.ఎస్ అధికారులు ఏసిడిపిఓ పద్మావతి, సూపర్‌వైజర్ జయంతి, ఐసిపిఎస్ శిరీష లు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, తల్లిపాలు బిడ్డ హక్కు –తొలి టీకా జీవితానికి కవచం వంటివి అని పేర్కొన్నారు. ఆరోగ్య భవితకు బలమైన పునాది తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డేకాదు తల్లికి కూడ శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ అభిస్తుందని.. ఆహారం తీసుకోవటం వలన సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 30వ వార్డు ఇంచార్జిలు వంగపండు ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, రెల్ల నాగేంద్ర, పోలవరపు శ్రీను లు హాజరైనారు. అంగన్‌వాడి కార్యకర్తలు యమ్ జగదీశ్వరి, జి. వెంకటేశ్వరమ్మ, వి నిర్మల, బి నవ్య తదితరులు పాల్గొన్నారు.

**నాగవరప్పాడు ప్రీ ప్రైమరీ స్కూల్లో.. :** నాగవరప్పాడు ప్రీ ప్రైమరీ స్కూల్లో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఏ జయంతి, ఏఎన్‌యమ్ డి సౌభాగ్యవతి లు పాలొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు హక్కు, తొలి టీకా జీవితానికి కవచం, ఆరోగ్య భవితకు బలమైన పునాది తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు.. తల్లికి కూడ శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వి దివ్యవాణి, ఎస్ సక్కుభాయ్, యస్ మాలతి, ఏ. వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్ మండలంలో.. :** గుడివాడ రూరల్ మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఇందులో బిళ్ళపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రములో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలు శిశువు యొక్క మానసిక అభివృద్ధికి సహాయ పడతాయని, కంగారు పద్ధతి ద్వారా తల్లిబిడ్డదో శారీరక సంబంధాన్ని ఏర్పరచుకోవడం ద్వారా మానసిక బంధాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. తల్లిపాలు శిశుమరణాల రేటును తగ్గిస్తుందని, తల్లిపాలు తాగే శిశులవులలో అతిసార వ్యాధి న్యుమోనియా మరియు ఇతర ఇన్ఫెక్షన్ల ప్రమాదం తక్కువగా ఉంటుందని అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నసీరున్నీసా, కార్యకర్తలు సిహెచ్ యన్ జ్యోతి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ వృత్తి కోర్సులపై అవగాహన సదస్సు




**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో సి.ఎ., సి.ఎం.ఎ., సి.ఎస్. కోర్సుల వివరాలు మరియు ఉద్యోగావకాశాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు గీతా గ్లోబల్ అకాడమీ ప్రిన్సిపాల్ డి. రేణుక దేవి, ఎం.బి.ఎ.,సి.ఎం.ఎ. అవగాహన కల్పించారు. కామర్స్ రంగములో కూడా ఏ విధంగా బిగ్ 4 కంపెనీస్ లో మంచి జీతాలు అందుకోవచ్చని తెలిపారు. బి.కాం., ఎం.బి.ఎ. విద్యార్థిని, విద్యార్థులకు కలిగిన సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, బి.కాం. కామర్స్ విభాగాధిపతి ఎ.గ్రీష్మ, అధ్యాపకులు, మరియు పి.జి. విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.



గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం డాక్టర్ సి ఎల్ వెంకట్రావు.. తను ప్రజా వైద్య రంగంలో డాక్టర్ ప్రాక్టీస్ మొదలుపెట్టి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ సీఎల్ వెంకట్రావుకి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ పి సి చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చెమటూరి రాజశేఖర్, పల్లపోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :

# భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు..




**గన్నవరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంకయ్య గారి జీవిత విశేషాలను గురించి విద్యార్థులకు వివరించారు.

# యల్ బి.ఆర్.సి.ఈ లో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**మైలవరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ మనకి స్వాతంత్రం రావటానికి పింగళి వెంకయ్య చూపిన ప్రతిభను మరియు ఆయన చేసిన వ్యవసాయ పరిశోధన గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. బి రమేష్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ ప్రసంగిస్తూ పింగళి వెంకయ్య విద్యాభ్యాసం, స్వాతంత్రంలో చేసిన స్ఫూర్తిని మరియు జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యత, వాటి రంగు యొక్క విశిష్టత, జెండా రూపకల్పనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్స్, వివిధ విభాగాధిపతులు, యన్.యస్.యస్. ప్రోగ్రాం అసిస్టెంట్ ఆఫీసర్ ఎస్ .ఉమామహేశ్వర రెడ్డి, ఎన్.సి.సి కో ఆర్డినేటర్ ఆర్.పవిత్ర తదితరు లు పాల్గొన్నారు.

# కోట విజయబాబు సహకారంతో డొంక రోడ్డు చదును

● ప్రత్యేకంగా బుల్డోజర్ ఏర్పాటు చేసి చదును చేయిస్తున్న కోట విజయబాబు



**కోడూరు, ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం పంచాయతీ నక్క వాని దారి గ్రామంలో గల డొంక రోడ్లో ట్రాక్టర్లు వెళ్లడం గుంతలు ఏర్పడడంతో నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త , పవన్ కళ్యాణ్ వీరాభిమాని కోట విజయబాబు ప్రత్యేకంగా బుల్డోజర్ ఏర్పాటు చేసి దాదాపు కిలోమీటర్ మేర వున్న ఈ డొంక రోడ్డు ను చదును చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, దాదాపు 500 ఎకరాలపైగా రైతులు ఈ రోడ్డు వెంట వెళ్లవలసి ఉంటుందని, రైతలు ఇబ్బందులు పడుతున్నారని అనే ఉద్దేశంతో సొంత ఖర్చులతో చదును చేయిస్తున్నానని అని తెలిపారు.

# రహదారుల శంఖుస్థాపనపై బిజెపి శ్రేణుల హర్షం




**గుడివాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** శనివారం కేంద్ర రోడ్లు రహదారులు మరియు హైవేల శాఖ మంత్రి నితిన్ ఘడ్కర్ మంగళగిరి విచ్చేసి గుడివాడ కంకపాడు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకి శంకుస్థాపన, గుడివాడ పట్టణం నుంచి ఎన్ హెచ్ 216 హెచ్ కు అనుసంధానంగా రోడ్డు నిర్మాణానికి గుడివాడ ఫ్లై ఓవర్ కు అనుసంధానంగా రోడ్ల నిర్మాణం చేసేందుకు వర్చువల్గా శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రెండో పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు బాలశౌరి ఇక్కడ ప్రజల చిరకాల కోరిక మేరకు నిధులు మంజూరు చేసినటువంటి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు ఈ రోడ్ల నిర్మాణం వలన ప్రయాణానికి దూరం తగ్గి ప్రయాణాన్ని ప్రశాంతంగా పూర్తి చేసేందుకు అవకాశం కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మరొకసారి భారతీయ జనతా పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శీలం శంకర్రావు గానుగుల రాజా రాంబాబు మహిళా నాయకురాలు బోనం గోపిక రీటా తదితరులు పాల్గొన్నారు.

# కెవిఆర్ కింగ్డమ్ స్కిల్ డెవలప్మెంట్ తరగతులు ప్రారంభం



**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థ కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజ్ కింగ్డమ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ వారి సంయుక్త సౌజన్యంతో స్కిల్ డెవలప్మెంట్ తరగతులను వారంలో మూడు రోజులు శిక్షణ ఇచ్చేందుకు శనివారం శ్రీకారం చుట్టినట్లు కె.వి.ఆర్ సంస్థ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కెవిఆర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. జాబ్ ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ లైఫ్ స్కిల్స్ తదితరాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రిలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కోయ గయ




**నందిగామ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు శనివారం కోయ రాంబ్రహ్మం చౌదరి మనమరాలు గయ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, హాస్పటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మరియు కూటమినేతలు పాల్గొని చిరంజీవి గయా వీరింద కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మా ముహూర్తంలో యాగం ప్రారంభం



**విస్సన్నపేట,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ద్వారకా నగర్ లో శ్రీశ్రీశ్రీ గణపతి, కుమారస్వామి, నాగేంద్ర స్వామి, అంకమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టకు మూడు రోజుల దీక్షకు శనివారం ఉదయం వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తం 9 గంటల 45 నిమిషాలకు యాగం ఆరుగురు దంపతుల జంటలతో నభూతో నభవిష్యతి అన్న చందంగా భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో యాగశాల ప్రదక్షణ, భూత బలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, రిత్విక్ వరుణలు, దీక్షాధరణ అఖండ దీపారాధన అస్త్ర రాజార్చన ప్రధాన కలశారాధన మత్యం గ్రహణం అంకురారోహణం అగ్ని ప్రతిష్టాపనము ఆవరణ మూర్తి మూల మంత్ర హెూమములు ధ్వజారోహణం నీరాజనా మంత్ర పుష్పం తీర్థ ప్రసాదం పంపిణీ తదితర కార్యక్రమాలు వల్లభనేని రాణి వెంకటేశ్వరరావు దంపతులు తోపాటు మరో ఐదుగురు జంటలు దీక్షతో హెూమం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నెక్కలపు శ్రీనివాసరావు (సూపర్ బజార్ శ్రీను) కర్త కర్మ క్రియ అన్ని ఆయనే అయి గుడి నిర్మాణానికి అకుంఠిత దీక్షతో మమ్ములందరినీ నడిపిస్తున్నారని ఆయనను ఆయన కుటుంబ సభ్యులను దేవ దేవుళ్ళు సర్వకాల సర్వావస్థలందు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సదా ఎల్లవేళలా ఆశీస్సులు అందించాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధాను సారం కోరుకుంటున్నామని నిర్వాహకులు తెలియజేశారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి : సిపిఐ



**విజయనగరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** 28వరాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ పి కామేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం విజయనగరంలో అమర్ భవనంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వందేళ్లు ఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఒంగోలు పట్టణంలో 28వ మహాసభలు ఈనెల 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్నామని, 23వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు మహా ప్రదర్శన,బహిరంగ సభ చేపట్టనున్నామని బహిరంగ సభలో సిపిఐ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు పురం అప్పారావు అధ్యక్షత వహించారు. బొబ్బిలిపట్నంలో జూలై నెలలో మహాసభలు , చేసిన తీర్మానాల్లో కార్యవర్గంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ వివరించారు. రాష్ట్ర మహాసభ సందర్భంగా ప్రచారం నిర్వహించి పెద్ద సంఖ్యలో పార్టీ సానుభూతి పరులు, కార్యకర్తలు పాల్గొనేలా కార్యవర్గ సభ్యులందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బుగత.అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల.నీలకంటేశ్వర్ యాదవ్ , బుగత.పావని, కోట.అప్పన్న, ఎస్.రంగరాజు, దేగల.అప్పలరాజు, బాయి.రవణమ్మ, మునకాల.శ్రీనివాసరావు, బాలి.గౌరినాయుడు లు పాల్గొన్నారు.

# తెలుగు జాతికే గర్వకారణం పింగళి వెంకయ్య

- స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్




**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 2 (వార్తాప్రభ) :** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య తెలుగు జాతికి గర్వకారణం అని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకం రూపకర్త గానే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశానికి విస్తృత సేవలు అందించారని అన్నారు. పరిశోధకునిగా, అధ్యాపకునిగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, మానవత సేవా సంస్థ ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, కొట్నాని రామచంద్రరావు, జే వి వి సత్యన్నారాయణ, గంటా సత్యన్నారాయణ, గోళ్ళ మల్లిఖార్జున రావు, బెజవాడ శ్రీరామ మూర్తి, వడ్డి రాజేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ,లయన్ తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ బౌషత్ ను మార్చేది విద్య ఒక్కటే

-విద్యార్థినికి మానవత ఆర్థిక సహాయం




**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘంటసాల పాల్ టెక్నిక్ కాలేజ్ లో అగ్రికల్చర్ డిప్లొమో చదువుతున్న హనుమాన్ జంక్షన్ కు చెందిన విద్యార్థిని బొంకూరి హంసిక కు శనివారం 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించాలన్నదే తమ ధ్యేయమని విద్యాభివృద్ధి కి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తుందని చదువొక్కటే బౌషత్ ను మార్చ గలుగుతుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, కొట్నాని రామచంద్రరావు, జే వి వి సత్యన్నారాయణ, గంటా సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో అన్నదాతలకు రూ.20.19 కోట్లు జమ

● రైతే రాజు...రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది ● రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి. ● మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు ● పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ● ఎంపీ కేశినేని చిన్ని తో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు










**జి.కొండూరు (కవులూరు),ఆగష్టు 2 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది అన్నదాతలకు రూ.20.19 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.గ్రామ శివారు ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి కర్షకులు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ముందుగా పీఎం మోడీ వారాణసిలో 'పీఎం కిసాన్' నిధులు విడుదల, దర్శిలో సీఎం చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాలను ఆన్ లైన్లో వీక్షించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం నేడు పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు రూ.7 వేలు తొలి విడతగా అందజేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ కింద మైలవరం నియోజకవర్గంలో రూ.15.12 కోట్లు రైతుల ఖాతాలో జమ తో దాదాపు 30,241 మంది రైతులకు లబ్ది కలుగుతుందన్నారు.జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామం మైలవరం నియోజకవర్గస్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వేదిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టింది. నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్వనాశనం చేసిందనీ,దాదాపు 10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశాడన్నారు. మద్యం కుంభకోణంలో రూ.3,500 కోట్లు దోచేశారని, ఇటీవల సిట్ అధికారులు దాదాపు రూ.100 కోట్లు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నాసిరకం మద్యం సేవించి ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ఇసుక కుంభకోణంలోనూడా వేలాది కోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. కవులూరు-శాంతినగర్ మధ్య బీడీసీ గండ్లను రిటైనింగ్ వాల్ కట్టి శాశ్వత ప్రాతిపదికన పూడ్చి వరదనీటి ముంపు నివారణకు శాశ్వతంగా పరిష్కారం చూపామన్నారు.అన్నదాత సుఖీభవ ఈ పథకం ద్వారా అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం మూడు విడతలుగా అందించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్ర పీఎం కిసాన్ కింద రూ.6,000 కలిపి చెల్లింపులు వస్తాయని మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000, కేంద్ర సర్కార్ రూ.2,000 కలిపి ఒక్కొక్క రైతు ఖాతా లో రూ.7,000 నేడు జమ అవుతోందన్నారు. అక్టోబర్ లేదా నవంబరులో రెండవ విడతగా మరో రూ.7,000 చెల్లించడం జరుగుతుందని,మూడవ విడతలో రూ.6,000 (రూ.4,000 రాష్ట్రం, రూ.2,000 కేంద్రం) ఇవ్వనున్నారని తెలియజేశారు.కవులూరులో రహదారుల అభివృద్ధికి, తారకరామ ఎత్తిపోతల పథకం నిర్వహణకు కృషి జరుగుతోందన్నారు.అనంతరం పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' పథకం కింద మైలవరం నియోజకవర్గానికి మంజూరైన రూ. 20.19 కోట్ల డెమో చెక్కు ను ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ వ్యవసాయ అధికారులతో కలిసి ప్రదర్శించారు.

**సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం మంజూరు:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా మైలవరం నియోజకవర్గ పరిశీలకులు దారు నాయక్,మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జి కొండూరు మండల పార్టీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్, బొమ్మసాని సుబ్బారావు, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు,మండల ఉద్యాన అధికారి, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ (%ఖ్రాజచీఖీ%) సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## హెూల్డ్ లో మానసిక వికలాంగుల పింఛన్లు

● ఆందోళనలో 111 మంది పింఛనుదారులు

● పింఛన్ల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ● కమిషనర్ లోవరాజు



**నందిగామ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు నెలలో మానసిక వికలాంగుల పింఛన్దారులను హెూల్డ్ లో పెట్టారు. సేకరించిన సమాచారం మేరకు పట్టణ వ్యాప్తంగా 111 మంది మానసిక వికలాంగుల పింఛన్లను ప్రభుత్వం నిలుపుదల చేసినట్టుగా తెలియ వచ్చింది. ఎన్నో సంవత్సరాలుగా పింఛను తీసుకుంటున్నా లబ్ధిదారులు ఈ నెల పెన్షన్లను ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు.తమకు ప్రతి నెల వచ్చే పింఛన్లు ఈ నెల ఎందుకు రాలేదో తెలియక సచివాలయం అధికారుల చుట్టూ నాయకులు చుట్టూ తిరుగుతూ తమ గోడు వెళ్ళబోసుకున్నారు.పెన్షన్ల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీ పింఛన్లు మీకు తప్పక వస్తాయని ప్రజాప్రతినిధులు అధికారులు ఎంతగా చెప్పినా కూడా లబ్ధిదారులు సంతృప్తి చెందటం లేదు.బోగస్ పింఛన్ల ఏరివేతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వికలాంగుల ధ్రువీకరణ పత్రాల పున:సమీక్ష కార్యక్రమం చేపట్టింది. సదరు సమీక్ష కార్యక్రమంలో మానసిక వికలాంగుల పత్రాలను పరిశీలించకపోవడం జరిగింది. మానసిక వికలాంగుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించకపోవడం సదరు సమస్యకు కారణం అని తెలియ వచ్చింది. త్వరలోనే హెూల్డ్ లో ఉన్న పింఛన్లను పంపిణీ చేస్తాంబిమున్సిపల్ కమిషనర్బిరాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చర్యలలో భాగంగా పట్టణంలో మానసిక వికలాంగుల పెన్షన్లను నిలుపుదల చేసినట్టు కమిషనర్ లోవరాజు తెలియజేశారు. సదరు సమస్యను వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేసి ఈ నెలలోనే పింఛన్లు అదే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.లేని పక్షంలో వచ్చే నెల రెండు నెలలు కలిపి ఫించను అందజేయడం జరుగుతుందని కమిషన్ లోవరాజు తెలిపారు.

## గోసంరక్షణకు రూ.18,500 విరాళం



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ గోశాల లోని గోసం రక్షణకు మండలం లోని కొనకంచి గ్రామ వాస్తవ్యులు దేవరపల్లి నారప్ప రెడ్డి, విజయ కుమారి శ్రీకాంత్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ అమ్మవారి దేవస్థానం గోసంరక్షణ పథకమునకు విరాళంగా 18,500 రూపాయలు ఆలయ అధికారులకు అందజేశారు. వారికి ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు ఆలయ ఇన్స్పెక్టర్ మన్నెం నరసింహారావు, ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## రవీంద్ర భారతి స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**గన్నవరం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** గన్నవరం పోలీస్ స్టేషన్ సీఐ ట్రాఫిక్ పెద్దిరాజు ఆధ్వర్యంలో రవీంద్ర భారతి స్కూల్, గన్నవరంలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు రోడ్డుపై నడవడం, సురక్షితమైన దారులు ఎంచుకోవడం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించాల్సిన అవసరం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సీఐ విద్యార్థులతో చర్చిస్తూ ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాటించాల్సిన నియమాలు వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ టీచర్లు, విద్యార్థుల మరియు ట్రాఫిక్ సిబ్బంది హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా చిన్న పిల్లలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెరిగేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు గన్నవరం సీఐ పెద్ది రాజు పేర్కొన్నారు.

## ఆర్ఎంసి వాకర్స్ కు శుభవార్త

● ఎంపీ సానా సతీష్ బాబు జోక్యంతో వివాదం పరిష్కారం ● ఈనెల 10వ తేదీ నుండి యధావిధిగా వాకర్స్ కు అనుమతి



**కాకినాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని దాదాపు 11నెలల క్రితం ఆర్ఎంసి గ్రౌండ్ లో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్ కు అనుమతులను నిరాకరిస్తూ ఆర్ఎంసి యాజమాన్యం కఠినమైన నిర్ణయంతో తీసుకుంది.దీంతో వందలాది మంది వాకర్స్ వాకింగ్ చేసుకునేందుకు సరైన గ్రౌండ్ లేకపోవడంతో పలుమార్లు ఆర్ఎంసి అధికారులు చుట్టూ, జిల్లా కలెక్టరు చుట్టూ తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆర్ఎంసి వాకర్స్ అందరూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని కలిసి తమ గోడును వినిపించారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తో పాటు ఆర్ఎంసి కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు జరిపారు.దీంతో వాకింగ్ చేసుకునేందుకు వాకర్స్ కు అనుమతి ఇచ్చేందుకు జిల్లా కలెక్టరుతో పాటు ఆర్ఎంసి ప్రిన్సిపాల్ అంగీకరించడం జరిగిందని,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలియజేశారు. దీంతో గత 11నెలలుగా మూతపడిన ఆర్ఎంసి మైదానం గేట్లు వాకర్స్ కోసం తెరవనున్నట్లు రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ బాబు తెలియజేశారు. ఈనెల 10వ తేదీ నుండి ఆర్ఎంసి మైదానంలో వాకర్స్ కు వాకింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు వాకర్స్ కు ప్రత్యేకమైన ఐడిని కూడా జారీ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. అంతేకాకుండా గ్రౌండ్ ను మరింత శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిదీ దీనికోసం మీ నుంచి మంచి సూచనలు ఆశిస్తున్నానని ఎంపీ పేర్కొన్నారు. రంగరాయ గ్రౌండ్ కేవలం ఓ మైదానమైతే కాదు,వేల మందికి ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రదేశం. ఇక్కడ వేసే ప్రతి అడుగు నిపుణులైన వైద్యుల మధ్య నడిచే ఒక భరోస లాంటిదని,వాకింగ్ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని మనసుకి ప్రశాంతత,శరీరానికి శక్తి ఆక్సిజన్ లాంటిదని ఒక క్రీడాకారుడిగా ఈ అవసరాన్ని తాను గుర్తించగలనని తన సూచన పట్ల సానుకూలంగా తక్షణం స్పందించిన కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ కి, రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ కి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మోడీ-అదానీ మోడల్ లూట్ ఇండియా : ఆంధ్రప్రదేశ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్



**విజయవాడ,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** ఉగ్రవాద దాడి తర్వాత తాను నేరుగా విదేశాల నుండి పహల్గామ్‌కు వెళ్లానని పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక్క ప్రకటనలో తెలిపారు. కానీ వాస్తవంగా ఆయన బీహార్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇకనైనా పార్లమెంట్ సాక్షిగా, బీజేపీ నేతలు అబద్ధాలు మానేసి, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియా డ్రామాతో ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ట్రంపు భారతదేశ ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీ అని స్పందించిన మాటలకు ఇప్పటివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, జీ ఎస్ టి నీ తీసుకువచ్చి చిన్న వ్యాపారులను నాశనం చేశారని విమర్శించారు. నోట్ల రద్దు అనేది కేంద్ర ప్రభుత్వం స్వయంగా కలిగించిన గాయమన్నారు. అసెంబుల్ ఇన్ ఇండియా విధానం ద్వారా పారిశ్రామిక రంగంపై ఎటువంటి ప్రభావం చూపలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధివిధానాల వల్ల ఎమ్ ఎస్ ఎమ్ ఈ లు తుడుచుకుపోయాయి. దేశంలోని రైతులు కూడా నిరుపేదలుగా మిగిలిపోయారు. మోడీ-అదానీ మోడల్ = చలూట్ ఇండియా అని అభివర్ణించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, తన మనుష్యులను హత్యలు చేయడానికి కాకుండా, పార్లమెంట్ లో వైసీపీ ఎంపీలను, బీజేపీ కూటమిని ప్రశ్నించడానికి రెచ్చగొట్టాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి విలేకరుల సమావేశాల్లో చేస్తున్న తాటాకు చప్పులకు ఎవరు భయపడరని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ అన్నారు. రాష్ట్ర ప్రజలు జరుగుతున్న సంఘటనలు అన్నిటిని గమనిస్తున్నారని ఆయన తెలిపారు.

## కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ఇంటింటి సర్వే..

● ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వఆలోచన గొప్పది.. ● ఇది ఎంతో ఉపయోగకరం

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్.



**మార్కాపురం,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ఇంటింటి సర్వే ద్వారా అవసరమైన వివరాలు సేకరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సుమోటో విధానంలో జరగబోయే ఈ ఇంటింటి సర్వే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానుంది. అక్టోబర్ 2వ తేదీ నాటికి దీనిని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ, పౌర సరఫర్లాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, రెవెన్యూ శాఖలు ఈ సర్వేలో భాగస్వాములవుతాయి. ఈ ఆలోచన ఎంతో గొప్పదని ప్రజల వద్దకే వెళ్లి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం అనేది చాలా ఉపయోగకరంగా ఉంటుందని పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలిపారు. దయచేసి ప్రతి ఒక్క బీసీ మిత్రుడు గమనించాల్సినటువంటి అంశం అనేకమంది విద్యావంతులు ఉన్నప్పటికీ కూడా ఈ సంపన్న శ్రేణి విషయంలో జరుగుతున్నటు వంటి అన్యాయాన్ని ఎవరు కూడా ఆపలేకపోతున్నటు వంటి పరిస్థితి అన్ని ప్రాంతాల్లో చూస్తున్నామని పిన్నిక ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీపీఎస్సీ లో సెలెక్ట్ అయినటువంటి గ్రూప్ 2 అధికారులు భార్యా భర్తలు గా ఉన్నప్పటికీ కూడా 40 సంవత్సరాల లోపు వారు గ్రూప్ వన్ అధికారిగా ప్రమోషన్ పొందితే అటువంటి వారిని సంపన్న శ్రేణిగా పరిగణిస్తారు. అదే భార్యాభర్త ఇరువురు 41 వ సంవత్సరంలో గ్రూపు వన్ అధికారిగా ఉద్యోగోన్నతి పొందినప్పటికీ కూడా వారు సంపన్న శ్రేణి కిందికి రారు అన్న విషయాన్ని అనేకమంది గమనించాలని వారు పేర్కొన్నారు. వారితో పాటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి దంపతులు కూడా ఎటువంటి పరిస్థితుల్లో కూడా సంపన్నశ్రేణి కిందికి రారు అన్న విషయాన్ని గమనించాలన్నారు. ఒకసారి ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పని చేసినటువంటి వారందరూ కూడా సంపన్న శ్రేణి కిందనే పరిగణించబడుతున్నారన్నారు. ఈ దేశంలో ఏ ఇతర రిజర్వేషన్ పొందుతున్న కులాలకు లేని ఈ సంపన్న శ్రేణి సమస్య కేవలం బీసీలకు మాత్రమే ఉండడం అత్యంత బాధాకరమని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఇటివల విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగినటువంటి జాతీయ బీసీ సంక్షేమ సంఘ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జాతీయ బీసీ కమిషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రివర్యులు గంగారం హన్స్ రాజ్ అహీర్ కు బీసీలకు ఉరితాడుగా మారినటువంటి క్రిమిలేయర్ ను తొలగించాలని మనవి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ వివిధ బీసీ సంఘాలుగా చలామణి అవుతున్నటువంటి నాయకత్వాలు దేశస్థాయిలో క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా ఢిల్లీలో మూకుమ్మడిగా కేంద్ర ప్రభుత్వానికి మన సమస్య అర్థమయ్యేలా కార్యచరణ రూపొందించాలని పత్రికా ముఖంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని బీసీ నాయకులకు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. కేవలం అధికారులకు ఉన్నటువంటి అవగాహన లోపం కారణంగా దేశ వ్యాప్తంగా కోట్లాది బీసీకుటుంబాలు మేము సంపన్న శ్రేణి కిందికి రామని ఎంత చెప్పినా రెవిన్యూ అధికారులు వినిపించుకోకుండా వారి ధోరణిలో వారు అనేకమందిని సంపన్న శ్రేణి కింద పరిగణించి నాన్ క్రిమిలేయరని(సంపన్న శ్రేణి కాదు)సర్టిఫికెట్ ఇవ్వని కారణంగా, పొందని బీసీలు ఓసీలుగా పరిగణించబడి విద్యా, ఉద్యోగ రంగాలలో అన్యాయానికి గురవుతున్నారన్న విషయాన్ని బీసీలకు నాయకులుగా చెప్పుకుంటున్నటువంటి వారు సంఘాల వారు ప్రత్యేకంగా గమనించాలన్నారు. అటువంటి అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి నచ్చజెప్పి విషయం అర్థమయ్యేలాగా నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ పొందడం ఎంతో అవసరం. అయినప్పటికీ సదరు అధికారి స్పందించని పరిస్థితిలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. ఈ సంపన్న శ్రేణి కాని వారందరూ సంపన్న శ్రేణి కింద పరిగణించబడుతూ ఓబీసీ రిజర్వేషన్ కోల్పోయి జనరల్ కోటాలో పరిగణించబడుతున్న టువంటి పరిస్థితుల్లో ఏదేని కోర్టు సహకారం కావాలన్నచో ఆయా రాష్ట్రాల హైకోర్టుల్లో ఛాలెంజ్ చేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసులు వేసేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ,ఆర్థిక పరమైనటువంటి ఆలోచనను పక్కనపెట్టి జరిగిన నష్టాన్ని గురించి మాకు తెలియపరచినచో తగిన న్యాయ సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పి ఎల్ పి తెలిపారు.బీసీలు కుల ధృవీకరణ తో పాటుగా మేము నాన్ క్రిమిలేయర్ (సంపన్న శ్రేణి కాదు) అని అధికారులకు చెప్పాలన్నారు.. గూగుల్లో క్రీమిలేయర్ గురించి చదివి మీ తోటి బీసీలకు అవగాహన కల్పించమని వివిధ బిసి సంస్థల నేతలకు విజ్ఞప్తి చేశారు.నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ పొందకుంటే మీరు ఓబీసీ రిజర్వేషన్ పొందకుండా జనరల్ కేటగిరి కింద పరిగణించబడతారనీ పి.ఎల్. పి. యాదవ్ హెచ్చరించారు. మరింత సమాచారానికి తనను సెల్ నెంబర్ 9966595555// 8019309999 లో సంప్రదించవచ్చని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మరియు హైకోర్టు న్యాయవాది పి.ఎన్. పి. యాదవ్ లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు...

## మరుగుదొడ్లు నిర్మించుకునే వారు అప్లై చేసుకోవచ్చు - సర్పంచ్ వెన్న షైని



**కోడూరు, ఆగష్టు 2 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలో మరుగుదొడ్లను నిర్మించుకునేవారు మీ పరిధిలోని సచివాలయాలలో అప్లికేషన్లు పెట్టుకోవచ్చని కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న.షైని పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని వీధులను అపరిశుభ్రతంగా ఉంచకుండా గ్రామాన్ని సస్యశ్యామలం చేయాలని అన్నారు. అర్హులైన వారు సచివాలయాల్లో అప్లికేషన్లు పెట్టుకోవచ్చు అని ఎంపికైన వారి ఒక్కొక్క మరుగుదొడ్డికి 15 వేల రూపాయలు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపికైన వారి ఖాతాలో జమవుతుందన్నారు.

## పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు...







**గుడ్లవల్లేరు,ఆగష్టు 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. మచిలీపట్నం నాగమణి రెటీనా ఇన్స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి వైద్య బృందంచే నేత్ర వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్ళజోళకు సిఫారసు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. పాతికేళ్లుగా జన్మభూమి కోసం పాటుపడుతున్న డాక్టర్ సి ఎల్ వెంకటరావును రాష్ట్ర టిడిపి నాయకుడు గుత్తా చంటి తదితరులు దుశ్శాలువాలతో సన్మానించి, పూల మాలలు వేశారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ వారు, హెూమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ సి ఎల్ వెంకటరావు పేర్కొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188